www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 67 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం అక్టోబర్ 10, 2026 | పేజీలు:12 | వెల.10/-

రాహుల్‌కు రాజ్యాంగ సంస్థలపై నమ్మకం లేదా..? ఓటములకు ఈసీని నిందిస్తారా.. కిషన్ రెడ్డి ఫైర్..



2లో

# ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు..

## ఈనెల 12న మంత్రులతో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం

- రాష్ట్రంలో సాధారణం కంటే 17% తక్కువ వర్షపాతం.
- దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు.
- సాగునీరు, తాగునీరు, విద్యుత్ అవసరాలపై సమీక్ష.
- వర్షాభావ ప్రాంతాల్లో రైతుల సమస్యలపై చర్చ.
- కరువు మండలాల గుర్తింపు, రైతులకు ఆర్థిక సాయంపై దృష్టి.
- కేంద్రాన్ని కోరిన రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ.
- నీటి కొరత నివారణకు ముందస్తు కార్యాచరణపై కసరత్తు.




తెలంగాణలో వర్షపాతం సాధారణం కంటే తగ్గడం, పలు మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. పరిస్థితిని సమీక్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వ్యవసాయ రంగానికి ఎదురవుతున్న సవాళ్లు, సాగునీటి లభ్యత, తాగునీటి సరఫరా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలపై చర్చించనున్నారు. రాష్ట్రంలో సుమారు 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నట్లు అంచనా వేశారు. బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కరువు ప్రాంతాల గుర్తింపుపై కేంద్రం సహకారాన్ని ప్రభుత్వం కోరింది. వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కూడా ప్రతిపాదించింది.

తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతోపాటు.. సాగు పనులకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతుండటంతో రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టింది. ఈ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ రంగంతో పాటు సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ అవసరాలు వంటి కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు.

రాష్ట్రంలో వర్షపాతం తగ్గడం, వ్యవసాయ రంగంపై

మిగతాది 2 లో

# ఓట్ల తొలగింపుపై సీఈవో సుదర్శన్‌రెడ్డి క్లారిటీ.

- 95 లక్షల ఓట్లు తొలగించారన్న ప్రచారం అవాస్తవం.
- 73.39 లక్షల మంది ఓటర్లు ఏఎస్‌డీడీ కేటగిరీలోకి మార్పు.
- 92.23 లక్షల నోటీసుల పంపిణీ.
- ఇప్పటివరకు 82.11 లక్షల మంది ఓటర్ల విచారణ పూర్తి.
- 74.62 లక్షల మంది ఓటర్లు అర్హులుగా గుర్తింపు.
- 12,969 మంది ఓటర్లు అనర్హులుగా గుర్తింపు.
- మరో 18.12 లక్షల మంది ఓటర్లపై నిర్ణయం పెండింగ్.
- పెండింగ్ నోటీసులు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారానికి నవంబర్ 5 వరకు గడువు.



2లో

హైదరాబాద్: ఓట్లు తొలగింపు వార్తలపై తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి స్పందించారు. 95 లక్షల ఓట్లు తొలగించారన్నది అవాస్తవం అని ఆయన స్పష్టం చేశారు.

# విపక్షాల నిరసనలపై కేంద్రం తీవ్ర ఆరోపణలు.

- మహిళా పోలీసులపై వేధింపులంటూ సుప్రీంకోర్టుకు వెల్లడి.
- నిరసనలు చట్టవిరుద్ధమన్న సొలిసిటర్ జనరల్.
- రాహుల్ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్.



2లో

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్ష ఎంపీలు కొన్నిరోజులుగా దిల్లీలో నిరసనలు చేపడుతున్నారు. ఆ నిరసనలకు ఎలాంటి అనుమతి లేదని, అవి చట్టవిరుద్ధమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం సుప్రీంకోర్టు కు తెలిపారు. ఈ ఆందోళనల సమయంలో విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది లైంగిక వేధింపులకు గురై..

# నేటి నుంచి పాఠశాలలకు దసరా సెలవులు.

- హైదరాబాద్ బస్టాండ్లకు పోటెత్తిన ప్రయాణికులు.
- ఎంజీబీఎస్, జేబీఎస్‌లలో పెరిగిన రద్దీ.
- సొంతూళ్లకు భారీగా తరలివెళ్తున్న ప్రజలు.
- ఈ నెల 18 వరకు 7 వేల ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిద్ధం.
- మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణం.
- ఈ నెల 20 నుంచి 26 వరకు తిరుగు ప్రయాణాలకు ప్రత్యేక ఏర్పాట్లు.



2లో..

## 500 గజాల లోపు పెండింగ్ దరఖాస్తులకు

# నెలలో పరిష్కారం.



2లో

- » కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ.
- » మెమో నంబర్ 48030 విడుదల.
- » జీవో 59 అమలులో అక్రమాలకు తావులేదు.
- » నిబంధనల ప్రకారమే క్రమబద్ధీకరణ నిర్ణయాలు.
- » కన్వేయన్స్ డీడ్స్ కేసుల సమగ్ర పరిశీలనకు ఆదేశాలు.
- » ప్రభుత్వ స్థలాల్లో నివాసాల క్రమబద్ధీకరణే జీవో 59 లక్ష్యం.



2లో

# ఇప్పటికైనా నిద్రలేవడం సంతోషం.. కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్: కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు విసిరారు. బతుకమ్మ కానుకగా 2 కొత్త పథకాలు ప్రారంభిస్తారని తెలిసింది. ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారు. వెయ్యి రోజుల తర్వాత అయినా నిద్రలేవడం సంతోషం. మిగిలిన 418 హామీలు ఏమయ్యాయి? రాహుల్ జీ" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ట్యాంక్‌బండ్‌పై అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలు వద్దు.

- కేక్ కటింగ్‌లు, రోడ్లపై హంగామా చేయొద్దు.
- రెండ్రోజుల క్రితం ప్రమాదంలో ఆరేళ్ల బాలుడు, కుటుంబ సభ్యుడి మృతి.
- క్షణిక ఆనందం కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దు.
- ట్యాంక్‌బండ్‌పై వేడుకలు పూర్తిగా నిషేధం.
- ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు.
- పిల్లలను వెంటబెట్టుకుని రోడ్లపైకి రావొద్దు.
- బర్త్‌డే వేడుకలను ఇళ్లలోనే జరుపుకోవాలి.



2లో..

# విపక్షాల ఆందోళనలతో దిల్లీలో భద్రత కట్టుదిట్టం.

- » 57 మెట్రో స్టేషన్లు మూసివేత.
- » పలు రైళ్లు రద్దు.
- » జంతర్ మంతర్ పరిసరాల్లో 24 గంటల ఇంటర్నెట్ ఆంక్షలు.
- » న్యూదిల్లీని 20 జోన్లుగా విభజించిన పోలీసులు.
- » రాష్ట్రపతి ముర్ముతో భేటీకి విపక్ష ఎంపీల యత్నం.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ సహా సర్ ప్రక్రియను రద్దు చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ శనివారం ఆందోళనలకు పిలుపునివ్వడంతో దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. రవాణా సదుపాయాలతో పాటు పౌరుల రాకపోకలపైనా నియంత్రణ చర్యలు చేపట్టారు. నగరంలో 57 మెట్రో స్టేషన్లు మూసివేయడంతోపాటు న్యూదిల్లీ, నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే పలు రైళ్లనూ అధికారులు రద్దు చేశారు. వీటితోపాటు సెంట్రల్ దిల్లీలో ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు.




2లో

# తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు

హైదరాబాద్: తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నివాస అపార్ట్‌మెంట్ల ఎత్తు పరిమితిని 18 నుంచి 24 మీటర్లకు పెంచింది. 24 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు ఫైర్ టవర్ తప్పనిసరి చేసింది. బేస్‌మెంట్‌లో డీజీ రూముల వెంటిలేషన్‌కు కొత్త వెసులుబాటు కల్పించింది. క్రెడాయ్, నరెడ్కో, బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 అక్టోబర్ 7 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఫైర్ ఎన్‌వోసీ సరళీకరణ, భవనాల్లో అగ్ని భద్రతా చర్యల అమలే ప్రభుత్వ లక్ష్యమన్నారు.





# ఆ హాస్టళ్లకు హైడ్రా డెడ్ లైన్.. మాట వినకుంటే కూల్చుడే!

అక్రమ నిర్మాణాలపై హైడ్రా నేరుగా చర్యలు తీసుకోదని హైడ్రా కమీషనర్ రంగనాథ్ చెప్పారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల విజ్ఞప్తి మేరకే ప్రమాదకర భవనాల తొలగింపు ఉంటుందన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉన్న భవనాలపైనే హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రమాదకర భవనాల్లో హాస్టళ్లు నిర్వహించొద్దని సూచించారు. సురక్షిత భవనాల్లోకి హాస్టళ్లను మార్చేందుకు 2026 డిసెంబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు . హైడ్రా, ఏసీబీ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు. హైడ్రా పేరుతో బెదిరించి డబ్బులు గుంజితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైడ్రా పేరుతో డబ్బులు అడిగితే ఎలాంటి చెల్లింపులు చేయొద్దని 2026 అక్టోబర్ 9న ప్రెస్ మీట్ సందర్భంగా పేర్కొన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయాలని




# మనూరు గ్రామంలో చెరువులో మునిగి ముగ్గురి మృతి.

- బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులు.
- మృతులు నరసింహారెడ్డి (45), భార్య కృష్ణవేణి (38), సంగమేశ్వర్‌రెడ్డి (42).
- గాలింపు చర్యల్లో ఇద్దరి మృతదేహాలు వెలికితీత.
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కృష్ణవేణి మృతి.
- ముగ్గురి మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం.

సంగారెడ్డి జిల్లా మనూరు గ్రామంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. బట్టలు ఉతికేందుకు చెరువుకు వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోవడం కలకలం రేపింది. 2026 అక్టోబర్ 9న చెరువులో మునిగి ముగ్గురు చనిపోవడం ఆ కుటుంబాన్ని దుఖసముద్రంలో ముంచి వేసింది.మృతులను నరసింహారెడ్డి (45), అతని భార్యబ కృష్ణవేణి (38), సంగమేశ్వర్ రెడ్డి (42)గా గుర్తించారు. గాలింపు చర్యల్లో నరసింహారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి మృతదేహాలను బయటకు తీశారు.

మిగతాది 2 లో

# ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డేనా.. సజ్జనార్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

సీపీ సజ్జనార్ కీలక విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్‌పై పుట్టినరోజు వేడుకలు లేదా కేక్ కటింగ్‌లు వద్దని అర్ధరాత్రి వేళల్లో రోడ్లపైకి వచ్చి ప్రాణాలను ప్రమాదంలో పెట్టవద్దని సూచించారు. నగరవాసులకు, ముఖ్యంగా యువతకు తల్లిదండ్రులకు తాము ఈ విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో.. ట్యాంక్ బండ్ సమీపంలో, అలాగే నగరంలోని ప్రధాన రహదారులు, సరస్సులు మరియు పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు లేదా కేక్ కటింగ్‌లు నిర్వహించవద్దు. ఆనందంగా జరగాల్సిన పుట్టినరోజు వేడుకలు, క్షణికమైన అజాగ్రత్త మరియు నిర్లక్ష్యం కారణంగా కుటుంబాలను పూడ్చలేని దుఃఖంలో ముంచెత్తడం హృదయ విదారకం. కేవలం రెండు రోజుల క్రితం, తెల్లవారుజామున 2 గంటలకు, ట్యాంక్ బండ్‌పై జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో, వారి పుట్టినరోజున ఆరేళ్ల బాలుడు, అతని కుటుంబ సభ్యుడు విషాదకరంగా మరణించారు. ఈ ఘటన ప్రతి ఒక్కరినీ తీవ్రంగా కలచివేసింది.

మా సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, ప్రాణాలను కాపాడటానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, మేము ఈ నష్టాన్ని నివారించలేకపోయాము. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు, మేము సీనియర్ పోలీసు అధికారుల సహకారంతో ట్యాంక్ బండ్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతంలో తనిఖీ నిర్వహించి, పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాము. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో సమగ్ర సమీక్ష కూడా నిర్వహించాము. పుట్టినరోజు అనేది ఒక వ్యక్తిగత కుటుంబ వేడుక అని, దానిని కేవలం ఇళ్లలో లేదా ఏదైనా సురక్షితమైన, మూసి ఉన్న ప్రదేశాలలో మాత్రమే జరుపుకోవాలని మేము స్పష్టం చేస్తున్నాము.

అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై పాదచారుల రద్దీ ఉండదు కాబట్టి, వాహనాలు అదుపు లేకుండా వేగంగా దూసుకుపోతాయి. అటువంటి సమయంలో చిన్న పిల్లలను వెంట తీసుకురావడం, రోడ్డు మధ్యలోకి రావడం ఏమాత్రం అవివేకమని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. వాస్తవానికి, నిబంధనల ప్రకారం ట్యాంక్ బండ్‌పై ఇలాంటి వేడుకలు జరుపుకోవడం పూర్తిగా నిషేధించబడింది. దీనిపై జీహెచ్ఎంసీ గతంలోనే స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

మా పోలీసులు నిరంతరం గస్తీ కాస్తూ, అక్కడికి వచ్చేవారిని చెదరగొడుతున్నప్పటికీ, ప్రజలు అర్ధరాత్రి వేడుకలు జరుపుకోవడానికి తిరిగి వస్తుండటంతో ఈ విషాదాలు పునరావృతమవుతూనే ఉన్నాయి. కేవలం క్షణికమైన సరదా కోసం చేసే పొరపాట్లకు అమూల్యమైన ప్రాణాలను కోల్పోవద్దు. ఇకపై ఎవరూ అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్ బండ్, సరస్సులు లేదా బహిరంగ ప్రదేశాలకు వచ్చి కేరింతలు కొట్టవద్దని మేము విజ్ఞప్తి చేస్తున్నాము".

# ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు..

మొదటిపేజీ తరువాయి

పంటల సాగు, నీటి లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. వర్షాలు తక్కువగా నమోదైన ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేసి.. అక్కడి అన్నదాతలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో సమీక్షించనున్నారు. అవసరమైన సహాయక చర్యలను గుర్తించి.. వాటిని అమలు చేసేందుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించడంపై సమావేశంలో దృష్టి సారించే అవకాశం ఉంది.

ఈనెల 12వ తేదీన జరిగే సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా, విద్యుత్ వినియోగం పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. సకాలంలో వర్షాలు కురవని ప్రాంతాల్లో రైతులకు ఎదురయ్యే సమస్యలను తగ్గించడంతో పాటు.. రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడంపైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి పెట్టనుంది.

రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 17 శాతం తక్కువ వర్షాలు నమోదైనట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల్లో పేర్కొంది. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు అంచనా వేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చ జరిగింది. వర్షాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించి.. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కరువు మండలాల గుర్తింపు, బాధితులకు ఆర్థిక తోడ్పాటు, ఇతర ఉపశమన చర్యలపై కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరింది.

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇందుకోసం రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే.. కరువు ప్రభావిత మండలాలను ప్రకటించి, బాధిత రైతులకు తగిన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. కేంద్రం నుంచి అందే సహాయం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై తదుపరి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉండగా.. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో నిర్వహించనున్న సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

వర్షాభావ పరిస్థితులపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన ప్రణాళికలను కూడా ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించనున్నారు. త్వరలో నిర్వహించనున్న అఖిలపక్ష సమావేశంతో పాటు రైతు సంఘాలు, వ్యవసాయ రంగ నిపుణులు, ఇతర సంబంధిత వర్గాల నుంచి సేకరించే సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వివిధ వర్గాల అభిప్రాయాలను పరిశీలించి.. క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే చర్యలను ఖరారు చేయడమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది. వర్షాభావం మరింత తీవ్రమైతే ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించనుంది.

ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై తెలంగాణ రైతుల్లో ఆసక్తి నెలకొంది. ఈనెల 12వ తేదీన మంత్రులతో జరిగే సమావేశంలో వర్షాభావ ప్రాంతాలకు సంబంధించిన ప్రణాళికలు, రైతులకు అందించాల్సిన సహాయం, నీటి నిర్వహణ చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సమీక్ష తర్వాత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు

# రాహుల్‌కు రాజ్యాంగ సంస్థలపై నమ్మకం లేదా..? ఓటములకు ఈసీని నిందిస్తారా.. కిషన్ రెడ్డి ఫైర్..

మొదటిపేజీ తరువాయి



ఎన్నికల్లో ఓటములు ఎదురైనప్పుడల్లా రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గెలిస్తే వ్యవస్థలను పొగడటం, ఓడిపోతే అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, కాగ్ వంటి స్వతంత్ర వ్యవస్థలను తన రాజకీయ స్వలాభం కోసం రాహుల్ టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడమే ఏకైక అజెండాగా పెట్టుకున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. తన రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా తీర్పులు లేదా నిర్ణయాలు వస్తే వాటిని ప్రజాస్వామ్యబద్ధమైనవని పొగడటం, ప్రజలు తిరస్కరించినప్పుడు అవే సంస్థలను అవినీతిమయమని ఆరోపించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఈ మేరకు న్యూఢిల్లీలో కిషన్ రెడ్డి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ వైఖరిపై నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో వరుస పరాజయాలను జీర్ణించుకోలేక రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. రాహుల్ గాంధీ నాయకత్వంపై నమ్మకం లేకే దేశ ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను పదే పదే తిరస్కరిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని గెలిపించడమో లేదా ప్రధానమంత్రిని చేయడమో ఎన్నికల సంఘం బాధ్యత కాదని, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే దాని విధి అని స్పష్టం చేశారు. ఓట్లు సంపాదించడం, ప్రజా మద్దతు పొందడం పూర్తిగా నాయకుడి బాధ్యత అని, అందులో రాహుల్ ఘోరంగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.

## న్యాయస్థానాలు, కాగ్‌లను సైతం వదల్లేదు

రాజ్యాంగబద్ధమైన తీర్పులు తమకు అనుకూలంగా రాకపోతే సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు విశ్వసనీయతను సైతం శంకించడం కాంగ్రెస్ నైజమని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. రాఫెల్ ఒప్పందంపై కాగ్ నివేదిక కాంగ్రెస్ రాజకీయ ఆరోపణలకు మద్దతు ఇవ్వలేదనే కారణంతో దాన్ని చౌకీదార్ ఆడిటర్ జనరల్ అంటూ గేలి చేశారని ఆక్షేపించారు. ఐఐటీలు, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు వంటి అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలతో పాటు, భారత సైన్యాన్ని సైతం రాజకీయ లబ్ధి కోసం కించపరిచేలా రాహుల్ వ్యవహరించారని మండిపడ్డారు.

## విదేశీ వేదికలపై దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నారు

సొంత రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాహుల్ గాంధీ విదేశీ గడ్డలను, అంతర్జాతీయ వేదికలను ఉపయోగించుకుంటూ దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలాయంటూ విదేశాల్లో దుష్ప్రచారం చేయడం ద్వారా దేశంలోకి వచ్చే పెట్టుబడులను, అభివృద్ధిని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

## రాచరిక మనస్తత్వం ఇంకా పోలేదు

గతంలో కాంగ్రెస్ హయాంలో తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను మీడియా ముందే చించివేసి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను రాహుల్ అవమానించారని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు భౌతికకాయానికి సైతం కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో గౌరవం దక్కలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. "భారతదేశం ప్రజాస్వామ్య దేశం.. మీ కుటుంబం పాలించాల్సిన రాచరికం కాదు. ప్రజలు తిరస్కరించిన తీర్పును గౌరవించడమే అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం.. దేశం, ప్రజాస్వామ్యం ఎల్లప్పుడూ నిలబడతాయని.. అవినీతి, కుటుంబ పాలనను భారత ప్రజలు

# పండగకు ఊరికి వెళ్లేవారికి అలర్ట్.. ఇంటి భద్రతపై పాలమూరు పోలీసుల కీలక సూచనలు

విద్యాసంస్థలకు సెలవులు.. కుటుంబంతో కలిసి సొంతూళ్లకు వెళ్లేందుకు చాలామంది సిద్ధమవుతున్నారు. అయితే పండగ సందడిలో ప్రయాణ ఏర్పాట్లపై చూపించే శ్రద్ధ.. ఇంటి భద్రతపై కూడా చూపించాల్సిన అవసరం ఉంది. చిన్న నిర్లక్ష్యం మీ ఇంటి భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉంది. అందుకే పండగ వేళ మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

ప్రజలు ఊళ్లకు వెళ్లే ముందు ఇంటి తలుపులు, కిటికీలు సక్రమంగా మూసివేయాలని, విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సోషల్ మీడియాలో బహిరంగంగా వెల్లడించకూడదని,



అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ప్రయాణ సమయంలో ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు.

పిల్లలను రద్దీ ప్రదేశాల్లో ఒంటరిగా వదిలివేయకూడదని, ప్రయాణాల్లో వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి కోరారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని, పోలీసులకు సహకరిస్తూ దసరా పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు జిల్లా ఎస్పీ జానకి.

# 'జీవో 59' దరఖాస్తుదారులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

జీవో 59 దరఖాస్తుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 500 గజాల లోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మెమో నంబర్ 48030 పేరిట కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జీవో 59 అమలులో అక్రమాలకు తావు లేదని.. నిబంధనల మేరకు నిర్ణయాలు ఉంటాయని పొంగులేటి పేర్కొన్నారు. గతంలో జీవో 59లో అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కన్వేయన్స్ డీడ్స్ కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిందే జీవో 59.

# మనూరు గ్రామంలో చెరువులో మునిగి ముగ్గురి మృతి.

మొదటిపేజీ తరువాయి

ప్రాణాలతో ఉన్న నరసింహారెడ్డి భార్య కృష్ణవేణిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

నరసింహారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ జరిగిన సంఘటనను గ్రామస్తులకు చెప్పడంతో అక్కడికి చేరుకొని మృతదేహాలు వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# 95 లక్షల ఓట్ల తొలగింపు.. ఇదిగో క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

73,39,235 మంది ఓటర్లు ఏఎస్‌డీడీ కేటగిరీలోకి మార్పు జరిగిందన్న సీఈవో.. 92,23,486 నోటీసులు పంపిణీ చేశామన్నారు. మరో 64,701 నోటీసుల పంపిణీ పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటివరకు 82,11,205 మంది ఓటర్ల విచారణ పూర్తయినట్లు సీఈవో వెల్లడించారు.

తుది జాబితా ప్రచురణకు అర్హులుగా 74,62,851 మంది, అర్హత లేనివారిగా గుర్తించిన ఓటర్లు 12,969 మందిగా గుర్తించామన్నారు. 18,12,367 మంది ఓటర్లపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్న సీఈవో.. నవంబర్ 5 లోగా పెండింగ్ నోటీసులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. నోటీసులు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారానికి నవంబర్ 5 వరకు గడువు ఉందని.. 95 లక్షల ఓట్లు తొలగించారన్న ప్రచారం సరైంది కాదని తెలంగాణ సీఈవో తేల్చి చెప్పారు.

# దసరా సెలవులు.. బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పాఠశాలలకు రేపటి నుంచి (శనివారం) దసరా సెలవులు కావడంతో హైదరాబాద్‌లోని వివిధ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. సొంతూళ్లకు భారీగా తరలివెళు తున్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఇవాళ్టి నుంచి ఈ నెల 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ 7000 ప్రత్యేక బస్సులను నడిపేందుకు సిద్ధమైంది. ఎప్పటిలాగే మహాలక్ష్మి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు. మరోవైపు ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణానికి ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా అవసరమైన బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది.

# విపక్షాల నిరసనలపై కేంద్రం తీవ్ర ఆరోపణలు.

మొదటిపేజీ తరువాయి

గాయపడ్డారని ఆరోపించారు . పోలీసు సిబ్బందిని మాటలతో దూషించారని, అయినా వారు బాధ్యతాయుతంగానే వ్యవహరించారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ సహా ఇండియా కూటమి ఎంపీలు కొద్ది రోజులుగా ఢిల్లీలో నిరసనలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం వారు జంతర్ మంతర్ వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్తంగా మారింది. బుధవారం జరిగిన నిరసనలో రాహుల్ గాంధీ ఒక మహిళా పోలీసు అధికారిని నెట్టివేసేందుకు ప్రయత్నించారని, అనుచితంగా తాకారంటూ భాజపా ఆరోపించింది. ధర్నా చేస్తున్న ఒక మహిళను పంపించేయడానికి పోలీసులు ప్రయత్నించిన సమయంలో ఈ ఘటన జరిగిందని పేర్కొంది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను భాజపా ప్రతినిధి ప్రదీప్ భండారీ షేర్ చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ క్షమాపణ చెప్పాలని భాజపా నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# విపక్షాల ఆందోళనలతో ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం.

మొదటిపేజీ తరువాయి

జంతర్ మంతర్‌కు నాలుగు కిలోమీటర్ల పరిధిలో శుక్రవారం రాత్రి 10గంటల నుంచి శనివారం రాత్రి 10 వరకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు అమల్లో ఉండనున్నట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నాయి. ఈ నిర్దేశిత ప్రాంతాలు మినహా ఢిల్లీ అంతటా మొబైల్ సేవలు యథాతథంగా కొనసాగుతాయని తెలిపాయి. శనివారం ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ జిల్లాను 20 జోన్లుగా విభజించి.. ఆందోళనల కట్టడి ప్రణాళికను అమలు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## విపక్ష ఎంపీల కీలక భేటీ..

ఢిల్లీలో ఆందోళనల వేళ.. ఇండియా కూటమి ఎంపీలు సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం) సెంట్రల్ హాలులో భేటీ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మతో జరిగే సమావేశంపై చర్చించారు. పార్లమెంటు భవనం నుంచి రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా వెళ్లే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇండియా కూటమికి చెందిన 10 మంది నేతలకు రాష్ట్రపతి సమయం ఇచ్చారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. సీఈసీ నిర్ణయాలపై విపక్ష ఎంపీలు రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నారు.ం

# ఇప్పటికైనా నిద్రలేవడం సంతోషం.. కేటీఆర్ సెటైర్లు

మొదటిపేజీ తరువాయి

వనపర్తి జిల్లాలో కేసులు నమోదైన రైతులతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. రైతులంతా ధైర్యంగా ఉండాలన్న కేటీఆర్.. ప్రభుత్వం కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తుందన్నారు. బీఆర్ఎస్ మీకు అండగా ఉంది. అవసరమైన న్యాయ సహాయం చేస్తాం. . సుప్రీం కోర్టు వరకు వెళ్లి అయినా సరే మీ పక్షాన పోరాడుతాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేసులు ఎత్తివేస్తాం.. స్థానిక నాయకత్వం మీకు అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది. రైతులకు నీళ్లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

# ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు!

**అర్ధరాత్రి రోడ్లపైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు**
**హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ విజ్ఞప్తి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
ట్యాంక్‌బండ్‌తో పాటు ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు చేయవద్దని నగర ప్రజలకు, ముఖ్యంగా యువత, తల్లిదండ్రులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ సమయంలో ఆరేళ్ల పాప పుట్టినరోజు వేడుక జరిపేందుకు కుటుంబ సభ్యులంతా కలిసి ట్యాంక్‌బండ్‌కు రాగా, తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగి పుట్టినరోజు నాడే ఆ చిన్నారితో పాటు కుటుంబ సభ్యుడు దుర్మరణం చెందిన ఘటనను ప్రస్తావించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్‌బండ్‌పై ప్రమాద స్థలాన్ని పరిశీలించినట్లు వెల్లడించారు. అక్కడ జరుగుతున్న ప్రమాదాల నివారణపై వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామని వివరించారు. పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుకని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేశారు. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం తక్కువగా ఉండటంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయని, అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఏమాత్రం వివేకం కాదన్నారు.
అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని, గతంలోనే జీహెచ్ఎంసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం అక్కడికి వచ్చేవారిని వెనక్కి పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోవద్దని, సిటీ పోలీసులకు సహకరిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.

# డాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికలకు హైకోర్టు బ్రేక్!

**అక్టోబర్ 11న జరగాల్సిన ఎన్నికలపై స్టే**
**2027 డిసెంబర్ 6 వరకు ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ఉందని సుమలతా దేవి పిటిషన్**
**ఎన్నికల తర్వాత విచారణ చేపట్టడంపై హైకోర్టు అభ్యంతరం**
**ట్రయల్ కోర్టు ఉత్తర్వుల సస్పెన్షన్.. ఫెడరేషన్‌కు నోటీసులు**

హైదరాబాద్: తెలుగు ఫిలిం అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఎన్నికల వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 11, 2026న నిర్వహించ తలపెట్టిన ఎన్నికలను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిలిపివేసింది. ఎన్నికలకు ముందే వివాదాన్ని విచారించకుండా, ఎన్నికల అనంతరం విచారణకు తేదీ నిర్ణయించడంపై ట్రయల్ కోర్టు తీరును తప్పుబట్టింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ సెప్టెంబర్ 28న జారీ చేసిన డాకెట్ ఆర్డర్‌ను సస్పెండ్ చేసింది.

**అసోసియేషన్ రద్దు నిర్ణయంపై అధ్యక్షురాలి అభ్యంతరం**

తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సెప్టెంబర్ 23న తమ అసోసియేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం సెప్టెంబర్ 24న ఫెడరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, 2026--2028 కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు అక్టోబర్ 11న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే, ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం డిసెంబర్ 6, 2027 వరకు ఉందని, ఈ నేపథ్యంలో ఫెడరేషన్ జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదని పేర్కొంటూ సుమలతా దేవి తరఫున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అసోసియేషన్ కార్యవర్గాన్ని కొనసాగించడంతో పాటు, ఎన్నికలను నిలిపివేయాలని కోరుతూ సివిల్ దావా దాఖలు చేశారు.



ఎన్నికల తర్వాత విచారణ ఎందుకు? హైకోర్టు ప్రశ్న

పిటిషనర్ సెప్టెంబర్ 28న దావాతో పాటు ఎన్నికలను నిలిపివేయాలని కోరుతూ మధ్యంతర దరఖాస్తు దాఖలు చేశారు. అయితే, ట్రయల్ కోర్టు అత్యవసర నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను నవంబర్ 3, 2026కి నిర్ణయించింది. ఎన్నికలు అక్టోబర్ 11న జరగాల్సి ఉన్నప్పటికీ, వాటిని నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదు.
ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ పిటిషనర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్టోబర్ 8న విచారణ చేపట్టిన జస్టిస్ ఎం.బి. లక్ష్మి ధర్మాసనం, ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో మధ్యంతర ఉపశమనం నిరాకరించడానికి గల కారణాలు స్పష్టంగా లేవని పేర్కొంది.
ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబర్ 24నే జారీ అయిందని, అక్టోబర్ 11న ఎన్నికలు జరగనున్నాయని తెలిసినప్పటికీ, విచారణను నవంబర్ 3కి వాయిదా వేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఎన్నికలకు ముందే కేసును విచారించేలా అక్టోబర్ 11లోపు విచారణ తేదీని నిర్ణయించడం కనీసం ట్రయల్ కోర్టు చేయాల్సిన పని అని స్పష్టం చేసింది.
ఎన్నికలు పూర్తయిన తర్వాత కేసును విచారిస్తే, పిటిషనర్ కోరుతున్న న్యాయపరమైన పరిష్కారం నిరర్థకమయ్యే అవకాశం ఉందని హైకోర్టు పేర్కొంది. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో కేసును నవంబర్ 3కి వాయిదా వేయడానికి సరైన ఆధారం కనిపించడం లేదని వ్యాఖ్యానించింది.అక్టోబర్ 11 ఎన్నికల నిర్వహణపై ఆంక్షలు
ఈ పరిస్థితుల్లో ట్రయల్ కోర్టు సెప్టెంబర్ 28న జారీ చేసిన డాకెట్ ఆర్డర్‌ను సస్పెండ్ చేయడానికి తగిన కారణాలున్నాయని హైకోర్టు భావించింది. ఎన్నికలు అక్టోబర్ 11న జరగాల్సి ఉండటంతో పిటిషనర్‌కు తక్షణ మధ్యంతర రక్షణ అవసరమని పేర్కొంది.
దీంతో ఫెడరేషన్ తరఫున ప్రతివాది కోర్టుకు హాజరై తన వాదనలు వినిపించే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు అక్టోబర్ 11న ఎన్నికలు నిర్వహించకుండా ఆంక్షలు విధించింది. ప్రతివాదికి వ్యక్తిగత నోటీసుతో సహా నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది.
అక్టోబర్ 30కి తదుపరి విచారణదసరా సెలవుల అనంతరం కోర్టు పునఃప్రారంభమయ్యే అక్టోబర్ 30, 2026న ఈ కేసును విచారణకు జాబితా చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణలో ఫెడరేషన్ తన వాదనలు వినిపించాల్సి ఉంటుంది.హైకోర్టు తాజా ఉత్తర్వులతో డాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అసోసియేషన్ రద్దు నిర్ణయం, ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం, ఎన్నికల నోటిఫికేషన్ చెల్లుబాటుపై తదుపరి విచారణలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నదే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.-

# ప్రపంచ వాణిజ్యంలో పటిష్ఠ న్యాయ విశ్లేషణ అవసరం

**సీటీఐఎల్ తొమ్మిదో వార్షికోత్సవంలో వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ట్రైనెట్ న్యూస్):**
ప్రపంచ వాణిజ్యంలో స్థిరపడిన నిబంధనలు ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో పటిష్ఠమైన న్యాయ విశ్లేషణ మరింత అవసరమని కేంద్ర వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ అన్నారు. సుస్థిరతతో ముడిపడిన వాణిజ్య చర్యలు, డిజిటల్ వాణిజ్యం వంటి అంశాలు అంతర్జాతీయ వాణిజ్య అజెండాను పునర్నిర్మిస్తున్నాయని పేర్కొన్నారు.న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీలో అక్టోబర్ 7న నిర్వహించిన సెంటర్ ఫర్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లా (సీటీఐఎల్) తొమ్మిదో వార్షికోత్సవానికి ఆయన వీడియో సందేశం అందించారు. తొమ్మిదేళ్లలో సంస్థ నిరంతర పరిశోధన, సమగ్ర న్యాయ విశ్లేషణతో ప్రభుత్వం, పరిశ్రమలు, వాణిజ్య న్యాయ నిపుణుల విశ్వాసాన్ని పొందిందని అభినందించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల చర్చలు, వివాద పరిష్కారం, సంస్థాగత అనుభవాన్ని భద్రపరచడంలో వాణిజ్య శాఖకు సీటీఐఎల్ అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు.అంతర్జాతీయ ఆర్థిక న్యాయ పరిణామాలను అనుసరించడంతోపాటు వాటికి దిశానిర్దేశం చేయగల సీటీఐఎల్ వంటి సంస్థలు భారత్‌కు అవసరమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ అన్నారు. అంతర్జాతీయ పెట్టుబడి న్యాయం విదేశీ పెట్టుబడుల రక్షణపై




ప్రధానంగా దృష్టి సారించే దశ నుంచి ప్రభుత్వాల నియంత్రణాధికారాన్ని గుర్తించే దిశగా పరిణామం చెందిందని వివరించారు. పెట్టుబడుల రక్షణ, ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు చేపట్టే అధికారాల మధ్య సమతుల్యత కలిగిన దీర్ఘకాలిక న్యాయ వ్యవస్థ అవసరమని సూచించారు.భారత్ వాణిజ్య సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు సీటీఐఎల్‌ను ఏర్పాటు చేసినట్లు సంస్థ అధిపతి, ఐఐఎఫ్‌టీ ప్రొఫెసర్, డబ్ల్యూటీఓ ఇండియా చైర్ జేమ్స్ జె. నెడుంపారా తెలిపారు. ఇప్పటివరకు సంస్థ 4,000కు పైగా న్యాయ అభిప్రాయాలను అందించిందని, దాదాపు పది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు సంబంధించిన చర్చల్లో పాల్గొందని చెప్పారు. ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చలు, సమర్పణలు, నోటిఫికేషన్లు, వివాద పరిష్కార ప్రక్రియల్లోనూ సహకరించిందన్నారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి యశ్వీర్ సింగ్ మాట్లాడుతూ ప్రధాన వాణిజ్య ఒప్పందాలు, జీ20, బ్రిక్స్ వంటి వేదికల్లో భారత్ భాగస్వామ్యానికి సీటీఐఎల్ అందించిన సహకారాన్ని వివరించారు. అంతర్జాతీయ ఆర్థిక న్యాయ రంగంలో నిపుణులను తీర్చిదిద్దడంలో సంస్థ పాత్రను ప్రశంసించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, విధాన నిర్ణయాలకు సకాలంలో నిపుణుల సహకారం అందించడంలో సంస్థ ప్రాధాన్యం పెరుగుతోందని ఐఐఎఫ్‌టీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె. రంగరాజన్ పేర్కొన్నారు.కీలక ఖనిజాలు, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ, సరఫరా గొలుసులు, వాతావరణం, సుస్థిరత వంటి కొత్త అంశాల్లో సీటీఐఎల్ పరిశోధనలు విస్తరిస్తున్నాయని సంయుక్త కార్యదర్శి కపిల్ చౌధరి తెలిపారు. వాణిజ్య శాఖలో సంస్థాగత విజ్ఞాన నిర్వహణ, సిబ్బంది సామర్థ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా వాణిజ్యం--సుస్థిరత అంశాలపై రూపొందించిన సీటీఐఎల్ తొమ్మిదో వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎదురయ్యే అవకాశాలు, సవాళ్లను ఇందులో విశ్లేషించారు. పెట్టుబడి న్యాయం, విధాన పరిణామాలపై వెలువడే 'ఇన్వెస్ట్‌మెంట్ లా కంపాస్' మాసపత్రిక ప్రత్యేక వార్షికోత్సవ సంచికను కూడా విడుదల చేశారు. దీర్ఘకాలం సేవలందించిన అధ్యాపకులు, సిబ్బందికి విశిష్ట సేవా పురస్కారాలను అందజేశారు.

# శ్రీలత దావన్ కు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం..

**- అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు**

**ట్రైనెట్, న్యూస్ హైదరాబాద్ అక్టోబర్ 09 :**
విద్యా, సాహిత్య రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొం దిన ప్రముఖ సాహితీవేత్త శ్రీలత దావన్ కి విద్యా, సాహిత్య రంగా ల్లో విశిష్ట సేవలకు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. వేకప్ తెలంగాణ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో వేకప్ తెలంగాణ కమిటీ సభ్యులు సమక్షంలో బీఆ ర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ పలువురు ప్రముఖుల చేతుల మీదుగా శ్రీలత దావన్ కు శాలు వాతో సత్కరించి, జ్ఞాపికతో పా టు అత్యుత్తమ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం శ్రీలత దావన్



మాట్లా డుతూ.. గతంలో ఎన్నో అవార్డు లు స్వీకరించినప్పటికీ ఈ అవార్డు అందు కోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తాను అందిస్తున్న సాహిత్య సేవ లను గుర్తించి ఈ గౌరవాన్ని అం దించిన వేకప్ తెలంగాణ సంస్థ ప్రతినిధులకు, పురస్కార కమిటీ సభ్యులకు, కార్యక్రమానికి విచ్చే సిన అతిథులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు శ్రీలత దావన్‌కు అభినందనలు తెలియ జేశారు. ఆమె సాహిత్య సేవలు మరింత విస్తరించి, భవిష్యత్తు లో మరెన్నో జాతీ య, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని సంస్థ నిర్వాహకులు పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

# అమ్మ దుర్గాభవాని ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు

**అక్టోబర్ 11 నుంచి 20 వరకు ప్రత్యేక పూజలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ట్రైనెట్ న్యూస్):**
ఔషాపూర్ లోని శ్రీశ్రీశ్రీ అమ్మ దుర్గాభవాని మాత దేవాలయంలో అక్టోబర్ 11 నుంచి 20 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవులపల్లి శైలజ జ్యోతి కుమార్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజూ అభిషేకం, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అక్టోబర్ 11న బాల త్రిపురసుందరీదేవి, 12న గాయత్రీదేవి, 13న అన్నపూర్ణాదేవి, 14న మహాచండీదేవి, 15న లలితా త్రిపురసుందరీదేవి, 16న సరస్వతీదేవి, 17న మహాలక్ష్మీదేవి, 18న దుర్గాదేవి, 19న మహిషాసురమర్దినీదేవి అలంకరణల్లో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. అక్టోబర్ 20న విజయదశమి సందర్భంగా రాజరాజేశ్వరీదేవి విశేష అలంకరణ నిర్వహించనున్నారు.ఉత్సవాల సందర్భంగా సామూహిక కుంకుమార్చన, చండీ హోమం, చిన్నారులతో చిన్న చిట్టి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 18న ఉదయం 9 గంటల నుంచి విశేష పూజలు, మధ్యాహ్నం 12.30 గంటలకు మహానైవేద్యం ఏర్పాటు చేయనున్నారు.భక్తులు కుటుంబసమేతంగా హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు 9393356997 నంబరులో సంప్రదించవచ్చు.





# అక్టోబర్‌లో విద్యుత్ కేంద్రాలకు పెరిగిన బొగ్గు సరఫరా

**నిల్వల తగ్గుదల వేగం మందగించింది: బొగ్గు మంత్రిత్వ శాఖ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ట్రైనెట్ న్యూస్):**
దేశంలోని విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు తగ్గడంతో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందంటూ వచ్చిన మీడియా కథనాలపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. అక్టోబర్‌లో విద్యుత్ రంగానికి బొగ్గు సరఫరా మెరుగుపడిందని, నిల్వల తగ్గుదల వేగం గణనీయంగా మందగించిందని తెలిపింది.విద్యుత్ కేంద్రాలను 'క్రిటికల్ స్టాక్' జాబితాలో చేర్చడం ముందస్తు హెచ్చరిక చర్య మాత్రమేనని స్పష్టం చేసింది. నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ నిల్వలున్న కేంద్రాలను ఈ జాబితాలో గుర్తిస్తారని, ఆయా కేంద్రాల్లో బొగ్గు పూర్తిగా అయిపోయిందని లేదా వెంటనే విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే పరిస్థితి ఉందని భావించరాదని పేర్కొంది.సెప్టెంబర్‌లో సరఫరా అత్యల్పంగా ఉన్న స్థాయితో పోలిస్తే విద్యుత్ రంగానికి రోజువారీ బొగ్గు సరఫరా సుమారు 36 శాతం పెరిగింది. అక్టోబర్‌లో సగటు సరఫరా సెప్టెంబర్ కంటే దాదాపు 9 శాతం అధికంగా నమోదైంది. రైల్వే ద్వారా బొగ్గు రవాణా కూడా పుంజుకుని, అక్టోబర్‌లో రోజుకు సగటున 465కు పైగా రేక్‌లు లోడ్ అవుతున్నాయి. వరుసగా మూడు రోజులపాటు 470 రేక్‌ల లక్ష్యాన్ని సాధించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రోడ్డు సహా ఇతర మార్గాల్లోనూ సరఫరా మెరుగుపడిందని తెలిపింది.విద్యుత్ కేంద్రాల్లో రోజువారీ నిల్వల తగ్గుదల సెప్టెంబర్‌లో 0.243 మిలియన్ టన్నులు ఉండగా, అక్టోబర్‌లో 0.116 మిలియన్ టన్నులకు తగ్గింది. దీంతో నిల్వల తగ్గుదల సగానికి పైగా మందగించిందని, పరిస్థితి స్థిరపడుతున్నప్పటికీ నిల్వలు తిరిగి పెరగడం ఇంకా ప్రారంభం కాలేదని వివరించింది.తక్కువ నిల్వలున్న కేంద్రాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ, అవసరాలకు అనుగుణంగా బొగ్గును పునఃకేటాయిస్తున్నట్లు పేర్కొంది. వర్షాకాలం ముగుస్తుండటం, గత ధోరణుల ప్రకారం అక్టోబర్ మధ్య నాటికి గరిష్ఠ విద్యుత్ డిమాండ్ తగ్గే అవకాశం ఉండటంతో రోజుకు 465--475 రేక్‌ల రవాణాను కొనసాగిస్తే నిల్వలు మరింత స్థిరపడతాయని అంచనా వేసింది. పండుగలు, శీతాకాలం, తదుపరి వేసవి అవసరాలకు ముందుగానే నిల్వలను పెంచుకునేందుకు ఇది దోహదపడుతుందని తెలిపింది.దేశంలో ఎక్కడా బొగ్గు లభ్యత విద్యుత్ ఉత్పత్తికి ఆటంకంగా మారకుండా రైల్వే, విద్యుత్ మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో సరఫరా, రవాణా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## సింగపూర్ పర్యటనలో నిర్మలా సీతారామన్

**అగ్రనేతలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ఉన్నతస్థాయి సమావేశాలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ట్రైనెట్ న్యూస్):**
భారత్--సింగపూర్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పెట్టుబడులు--వ్యాపార సహకారాన్ని విస్తరించడం లక్ష్యంగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ సింగపూర్ అధికారిక పర్యటన చేపట్టారు. అక్టోబర్ 9 నుంచి 11 వరకు జరిగే పర్యటనలో సింగపూర్




అగ్రనేతలు, వ్యాపార ప్రముఖులు, అంతర్జాతీయ సంస్థాగత పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు.పర్యటనలో సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్, ఉప ప్రధానమంత్రి గాన్ కిమ్ యోంగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌తో నిర్మలా సీతారామన్ భేటీ కానున్నారు. భారత్--సింగపూర్ మంత్రుల రౌండ్‌టేబుల్ సమావేశం (ఐఎస్ఎంఆర్) నిర్ణయాలను ముందుకు తీసుకెళ్లడంపై చర్చించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక అనుసంధానం, మూలధన మార్కెట్లు, పన్నులు, సెమీకండక్టర్లు, అధునాతన తయారీ, నైపుణ్యాభివృద్ధి, విమానయాన రంగాల్లో సహకారం ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి.భారత్‌కు అత్యధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అందిస్తున్న దేశం సింగపూర్ అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2000 నుంచి మార్చి 2026 వరకు సింగపూర్ నుంచి భారత్‌కు వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐ సుమారు 194.68 బిలియన్ అమెరికన్ డాలర్లుగా పేర్కొంది. సింగపూర్‌కు చెందిన జీఐసీ, టెమాసెక్ వంటి సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో గణనీయమైన పెట్టుబడులు కలిగి ఉన్నాయని వివరించింది.పెట్టుబడిదారులతో చర్చల్లో భాగంగా హెడ్జ్ ఫండ్, పోర్ట్‌ఫోలియో ఫండ్ మేనేజర్లతో నిర్వహించే వ్యాపార రౌండ్‌టేబుల్‌లో ఆర్థిక మంత్రి పాల్గొననున్నారు. ప్రభుత్వం--వ్యాపార సంస్థల మధ్య సమావేశాలు కూడా జరగనున్నాయి. భారత వృద్ధి ప్రస్థానం, పెట్టుబడి అవకాశాలు, మారుతున్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులపై ఈ సమావేశాల్లో అభిప్రాయాలు పంచుకోనున్నారు.జీఐసీ, టెమాసెక్, డీబీఎస్ బ్యాంక్, స్టాండర్డ్ చార్టర్డ్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్, ఐహెచ్‌హెచ్ హెల్త్‌కేర్, ఎంయూఎఫ్‌జీ ఆసియా--పసిఫిక్, బీ క్యాపిటల్, హెచ్‌పీఎస్ ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్స్ సంస్థల సీఈఓలతో ఆమె విడివిడిగా సమావేశం కానున్నారు. ఎస్ఈబీ చైర్‌పర్సన్, మిత్సుయి సంస్థ బోర్డు డైరెక్టర్, టీపీజీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, వ్యవస్థాపక భాగస్వామితోనూ భేటీలు జరగనున్నాయి.నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్), గిఫ్ట్ సిటీ వంటి వేదికల ద్వారా సింగపూర్ పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆసక్తిగల పెట్టుబడిదారులను భారత కంపెనీలు, ఆర్థిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానించి, గుర్తించిన పెట్టుబడి అవకాశాలను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపింది.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 10, 2026
www.trinetnews.com

# మహిళా సాధికారతకు ప్రతీకగా సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలలో 46వ స్నాతకోత్సవం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9, 2026:** హైదరాబాద్‌లోని బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాలలో 46వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కళలు, వాణిజ్యం, సైన్స్, మేనేజ్‌మెంట్ విభాగాలకు చెందిన సుమారు 890 మంది విద్యార్థినులకు డిగ్రీలు ప్రదానం చేయగా, 43 మంది విద్యార్థినులకు బంగారు పతకాలు అందజేశారు.

ఉదయం జరిగిన సైన్స్, మేనేజ్‌మెంట్ విభాగాల స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రియాంకా వర్గీస్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (జజఖీ), చార్మినార్ సర్కిల్, డైరెక్టర్, తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ, కార్యదర్శి, తెలంగాణ ఐఎఫ్ఎస్ అధికారుల సంఘం హాజరయ్యారు. గౌరవ అతిథిగా హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ -- సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ మంజులా రెడ్డి పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన కళలు, వాణిజ్య విభాగాల స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి, సామాజిక శాస్త్రాల విభాగం డీన్, హైదరాబాద్‌లోని ఐసీఎస్ఎస్ఆర్ -- దక్షిణ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యాశాఖ పరిధిలోని రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (=ఖూూ) రాష్ట్ర ప్రాజెక్టు అధికారి డాక్టర్ సౌందర్య జోసెఫ్ పాల్గొన్నారు. వీరు 2026లో పట్టభద్రులైన విద్యార్థినులకు డిగ్రీలను ప్రదానం చేశారు.





### ప్రిన్సిపాల్ సందేశం

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. ఉమా జోసెఫ్ మాట్లాడుతూ, స్నాతకోత్సవం అనేది విజయాలను వేడుకగా జరుపుకునే, కృతజ్ఞతను చాటుకునే, కొత్త జీవిత ప్రయాణానికి శ్రీకారం చుట్టే సందర్భమని పేర్కొన్నారు. డిగ్రీ అనేది కేవలం ఒక ధ్రువపత్రం మాత్రమే కాదని, తాము నేర్చుకున్న విద్యను సమాజ హితం కోసం ఉపయోగించుకోవాల్సిన బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. కళాశాల పోషకుడైన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సీసీ జీవితాన్ని ప్రస్తావిస్తూ, మన గొప్పతనం మన దగ్గర ఉన్న సంపదలోనే కాకుండా, మనం ఇతరులకు చేసే సేవలో, చూపించే శ్రద్ధలో, శాంతి మరియు మంచితనాన్ని పంచడంలో ఉంటుందని వివరించారు. జీవితంలో ఎదుగుతున్న కొద్దీ ఇతరులకు సహాయం చేయాలని, సత్యం కోసం నిలబడాలని, సమాజంలో విస్మరణకు గురైన వారిని ఆదరించాలని, తప్పు జరిగినప్పుడు ధైర్యంగా ప్రశ్నించాలని విద్యార్థినులకు సూచించారు. ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని పేర్కొన్నారు. అమెరికన్ రచయిత్రి మాయా ఏంజెలో మాటలను ఉటంకిస్తూ, "మీకు తెలిసినంతవరకు మీ వంతు కృషి చేయండి. మరింత తెలుసుకున్న తర్వాత, అంతకంటే మెరుగ్గా చేయండి" అని అన్నారు. విజయాన్ని లక్ష్యం, న్యాయబద్ధత, బాధ్యత నిర్ణయిస్తాయని గుర్తుచేస్తూ, "గర్వకారణమైన ఫ్రాన్సిసియన్ విద్యార్థినులుగా ముందుకు సాగండి. మీ వృత్తుల్లో రాణించండి, నిజాయితీతో నాయకత్వం వహించండి, కరుణతో సేవ చేయండి. మీరు ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టే సమయానికి, మీరు అడుగుపెట్టినప్పటికంటే మెరుగైన ప్రపంచాన్ని అందించండి" అని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి డాక్టర్ ప్రియాంకా వర్గీస్ సందేశంఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రియాంకా వర్గీస్, ఐఎఫ్ఎస్, పట్టభద్రులైన విద్యార్థినులను అభినందిస్తూ, జీవితంలో పురోగతి సాధించాలనే అంతర్గత సంకల్పాన్ని, పట్టుదలను పెంపొందించుకోవాలని సూచించారు. తాను కూడా ఒకప్పుడు విద్యార్థినిగా ప్రేక్షకుల మధ్య కూర్చొని, ఒకరోజు వేదికపై నిలబడాలని కలలు కన్నానని తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పెద్ద కలలు కనాలని కోరారు. తమ విజయ ప్రయాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని, వారి సహకారాన్ని ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ప్రకాశవంతమైన, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళలను తీర్చిదిద్దడంలో కళాశాల పోషిస్తున్న పాత్రను ఆమె ప్రశంసించారు. "మీ చేతుల్లోని దీపాలతో ప్రపంచానికి వెలుగునివ్వండి" అని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గౌరవ అతిథి డాక్టర్ మంజులా రెడ్డి సందేశంకళాశాల పూర్వ విద్యార్థిని, సీఎస్ఐఆర్ -- సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ మంజులా రెడ్డి తన విద్యాభ్యాసంలో శాస్త్రీయ ఆసక్తులను పెంపొందించడంలో తన మాతృ విద్యాసంస్థ అందించిన సహకారాన్ని కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. మార్కులు, సర్టిఫికెట్లు విద్యకు ముగింపు కాదని, విద్యార్థినులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా వృత్తులను ఎంచుకోవాలని సూచించారు. బెర్ట్రాండ్ రస్సెల్ రచించిన ది కాంక్వెస్ట్ ఆఫ్ హ్యాపీనెస్ పుస్తకాన్ని ప్రస్తావిస్తూ, సమాజానికి ఉపయోగపడే గొప్ప లక్ష్యంతో ముడిపడినప్పుడే ఆనందాన్వేషణ మరింత సార్థకమవుతుందని వివరించారు. ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి సందేశంమధ్యాహ్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో విద్యను అభ్యసించడం విద్యార్థినుల అదృష్టమని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, నిర్ణయాల పట్ల బాధ్యతాయుతమైన వైఖరి ప్రాముఖ్యతను వివరించారు. "ఏ నిర్ణయమూ మంచిది లేదా చెడ్డది కాదు; మీరు దానిని ఎలా మంచిగా మలుచుకుంటారన్నదే ముఖ్యం" అని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని వేగంగా మారుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థినులు జీవితంలో అనుసరించాల్సిన ఐదు ముఖ్యమైన 'జ'లను వివరించారు. అవి విమర్శనాత్మక ఆలోచన (జతీఙఱఛీశ్రీ ఎ్షఱఅఎఱఅస్త్ర), సమర్థవంతమైన సంభాషణ (జశీఎఎబఅఱఛ్ఞఱశీఅ), సృజనాత్మకత (జతీమ్ఞఱఙఱఎఎ), సహకారం (జశీశ్రీశ్రీఖఎశీతీమ్ఞఱశీఅ), ఆసక్తితో నేర్చుకోవడం (జబతీఱశీంఙఎ) అని పేర్కొన్నారు. డాక్టర్ సౌందర్య జోసెఫ్ సందేశంమధ్యాహ్న కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన కళాశాల పూర్వ విద్యార్థిని, రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (=ఖూూ) రాష్ట్ర ప్రాజెక్టు అధికారి డాక్టర్ సౌందర్య జోసెఫ్ తన మాతృ విద్యాసంస్థతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నైపుణ్యాధారిత కోర్సులను అందించడంలో కళాశాల తన కాలానికి ముందుగానే ఆలోచించి అడుగులు వేసిందని ప్రశంసించారు. విద్య అనేది పుస్తకాలలోని విషయాలకే పరిమితం కాదని, సంపాదించిన జ్ఞానాన్ని వివేకంతో ఉపయోగించడం, ఇతరుల పట్ల దయ, అవగాహన కలిగి ఉండటమే నిజమైన విద్య అని పేర్కొన్నారు.

బైబిల్‌లోని 1 కొరింథీయులకు 13:13 వచనాన్ని ఉటంకిస్తూ, విశ్వాసం, నిరీక్షణ, ప్రేమలలో ప్రేమే గొప్పదని గుర్తుచేశారు. కళాశాల నినాదమైన "ప్రేమ ద్వారా జ్ఞానం, శాంతి" అనే సందేశానికి అనుగుణంగా, విద్యార్థినులు ప్రేమ, సానుభూతితో ముందుకు సాగాలని సూచించారు.

సామాజిక బాధ్యతపై ప్రతిజ్ఞ

స్నాతకోత్సవం ముగింపులో ప్రిన్సిపాల్ విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. తమ విద్యాభ్యాస కాలంలో సంపాదించిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను నిజాయితీ, నైతిక విలువలతో సమాజ సంక్షేమం కోసం వినియోగిస్తామని పట్టభద్రులు ప్రతిజ్ఞ చేశారు.

మీడియా సంప్రదింపుల కోసం:
కె. రవి కుమార్
ఫోన్: 091 9440160270

## గుడ్డు పోషక విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలి-మంత్రి వాకిటి శ్రీహరి

**పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది-మంత్రి వాకిటి శ్రీహరిలి**
**ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యం: మంత్రి వాకిటి శ్రీహరిలి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,** అక్టోబర్ 9: ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, అందులో గుడ్డు ఎంతో ముఖ్యమైనదని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు అండ్ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అంతర్జాతీయ ఎగ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో గుడ్డు పోషక విలువలపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### గుడ్డు పోషకాహారానికి చక్కని మార్గం

గుడ్డు, పాలు, మాంసం వంటి పోషకాహార పదార్థాల వినియోగంపై సమాజంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, సమతుల ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని మంత్రి అన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ గుడ్డు పోషక విలువల గురించి తెలియజేయాలని సూచించారు.

### ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

జీవితంలో ఎన్ని విజయాలు సాధించినా ఆరోగ్యం బాగాలేకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. తాను కూడా ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని వ్యక్తిగత అనుభవాల ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

### పౌల్ట్రీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గుడ్డు ఉత్పత్తి అనేది కేవలం కోళ్ల పెంపకానికే పరిమితం కాదని, దాని వెనుక రైతులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు, పశువైద్యులు, శాస్త్రవేత్తలు, రవాణా, మార్కెటింగ్ రంగాలకు చెందిన అనేక మంది శ్రమ దాగి ఉందని మంత్రి అన్నారు. పౌల్ట్రీ రంగం అభివృద్ధి చెందితే రైతులకు ఉపాధి, ప్రజలకు పోషకాహారం అందుబాటులోకి రావడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లే పౌల్ట్రీ రంగంలోని సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమ ప్రతినిధులు, పౌల్ట్రీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

### ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

పాఠశాల స్థాయి నుంచే పోషకాహారం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పిల్లలకు గుడ్డు అందించే కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తించి, పోషకాహారంపై అవగాహనను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌తోపాటు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల గిరిజన తండాల వరకు గుడ్డు వినియోగం, పోషక విలువలపై ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రజలకు నాణ్యమైన గుడ్లు అందించడం ఎంత ముఖ్యమో, వాటి ఉత్పత్తి, నిల్వ, రవాణా, విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా సంబంధిత వర్గాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

### పౌల్ట్రీ రంగానికి పూర్తి సహకారం

పౌల్ట్రీ రంగ అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశ్రమ ప్రతినిధులతో చర్చించి, ప్రభుత్వ స్థాయిలో పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం, రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, వైద్య నిపుణులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గుడ్డు పోషక విలువలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు, పౌల్ట్రీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పౌల్ట్రీ రంగం యజమానులు, ముఖ్యులు పాల్గొన్నారు.

# భూ వివాద రహిత తెలంగాణే లక్ష్యం

**ఏడాదిన్నరలో సమగ్ర భూసర్వే పూర్తి చేస్తాంలి**
**సర్వే పర్యవేక్షణకు 7 జోన్లకు 14 మంది అధికారుల నియామకం**
**నాణ్యత, పారదర్శకత, వేగం.. రీ--సర్వేలో అత్యంత కీలకం లిఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ వివాదాలు లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమగ్ర రీ--సర్వేను ఏడాదిన్నరలో పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సర్వే పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన అధికారులతో భూ సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వేలో వేగం ,నాణ్యతతో పాటు ప్రతి దశలో నిరంతర పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 125 ఏళ్ల తర్వాత సమగ్ర భూ సర్వేకు శ్రీకారం చుట్టామని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు లభించిన ఈ అవకాశాన్ని అధికారులు అత్యంత బాధ్యతతో వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రీ--సర్వేను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించేందుకు 7 జోన్లకు ఒక్కో జోన్‌కు రెవెన్యూ , సర్వే విభాగాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 14 మంది అధికారులను నియమించినట్లు మంత్రి తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును, నాణ్యతను, ప్రజల స్పందనను ఎప్పటికప్పుడు పరిశీలించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో తొలి దశలో 365 నక్షాలేని గ్రామాల్లో అలాగే జిల్లాకు 70 గ్రామాల చొప్పున 2,240 మొత్తం 2768 గ్రామాల్లో రీసర్వే ముమ్మరంగా సాగుతుందని ఇప్పటివరకు 245 గ్రామాల్లో సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ సర్వేను పర్యవేక్షించేందుకు 14 మంది అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మొదటి దశ సర్వేను నవంబర్ చివరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి మండలంలో కనీసం రెండు రెవెన్యూ గ్రామాల్లో సర్వే తప్పనిసరిగా చేపట్టేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను ఏర్పాటు చేశామని, ఒక్కో బృందంలో లైసెన్స్‌డ్ సర్వేయర్, జీపీవో, డిప్యూటీ తహసీల్దార్ లేదా ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర సిబ్బంది ఉంటారని వివరించారు. సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో ప్రతి రోజు తహసీల్దార్ పర్యటించి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ రోజు ఎక్కడ సర్వే జరిగింది? ఎన్ని ఎకరాలు/సర్వే నంబర్లు పూర్తయ్యాయి? ఎన్ని గ్రామాల్లో పని జరుగుతోంది? ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది? సర్వేలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా? అనే అంశాలపై అధికారులు ప్రతిరోజూ స్పష్టమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా, భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ--సర్వే జరగాలని మంత్రిగారు స్పష్టం చేశారు.

### హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్‌బోర్డు

రీ--సర్వేను రాష్ట్రస్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పురోగతి, రోజువారీ పనితీరు, గ్రామాల వారీగా పూర్తయిన సర్వే, పనిచేస్తున్న సర్వే బృందాలు, ఉపయోగిస్తున్న రోవర్లు, వాటి లొకేషన్ వంటి వివరాలన్నీ డాష్‌బోర్డులో రియల్‌టైమ్‌లో కనిపించేలా టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. సర్వేకు అవసరమైన సర్వేయర్లు, రోవర్లు, సర్వర్లు, ఇతర సాంకేతిక పరికరాలు, సామగ్రి కొనుగోలుకు నిధుల కొరత ఉండదని స్పష్టం చేశారు. అవసరమైన నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేస్తుందని, అదనపు రోవర్లను కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రీ--సర్వే ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని ప్రతి వారం రాష్ట్రస్థాయిలో అధికారులు సమీక్ష నిర్వహించాలని, ప్రతి 15 రోజులకు తాను స్వయంగా సమీక్షించి పురోగతిని పరిశీలిస్తానని తెలిపారు. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. రీ--సర్వే పేరుతో స్థానికంగా ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎర్రవల్లి లో 385 ఎకరాలలో 45 ఎకరాలు తక్కువ ఉందని . సర్వే కోసం మరొక సారి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎర్రవల్లిలో అసైన్డ్ భూములు కొన్ని చేతులు మారాయి వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అమరవీరులను గుర్తించి వాళ్లకు న్యాయం చేస్తామన్నారు. ఎర్రవెల్లిలో కూడా నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ ల్యాండ్ ఉంటే వాటిని పేదలకు పంచుతామన్నారు.

# ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

**తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా సమ్మిట్**
**గ్లోబల్ సమ్మిట్‌పై అధికారులకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:** డిసెంబర్ 7, 8, 9 తేదీలలో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2.0 కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు సమన్వయంతో పనిచేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కోసం ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను శుక్రవారం ఆయన సందర్శించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. శాఖల మధ్య నిరంతర సమాచార మార్పిడి, సమన్వయం ఉండేలా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమ్మిట్ విజయవంతానికి ప్రతి శాఖ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ఠను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి ప్రతి అధికారి సమష్టి బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, ప్లానింగ్ ముఖ్య కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 12 న ఎల్‌నినో ప్రభావం పై మంత్రి వర్గ సమావేశం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది.

వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముందని తెలుస్తోంది.



త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 10, 2026
www.trinetnews.com

# హైదరాబాద్‌లో నవంబర్ 19 నుంచి 22 వరకు 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సీ )

**సెక్రటేరియట్ లో x=జ ఏర్పాట్లపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష**
**కనీవినీ ఎరగని రీతిలో, తెలంగాణ ఖ్యాతి చాటేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు ఆదేశం**
**3,000 మంది డెలిగేట్స్, 400 ఎగ్జిబిషన్ స్టాళ్లతో, హైటెక్స్‌లో నాలుగు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు**
**ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఇతర రాష్ట్రాల మంత్రులు**
**అతిథుల వసతి, రవాణా, ఆతిథ్యం, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సందర్శనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 25వేల కోట్లతో రాష్ట్రంలో నాణ్యమైన నూతన రోడ్ల నిర్మాణం**
**రిజనల్ రింగ్ రోడ్డుతో ప్రపంచంలోనే విశ్వనగరంగా హైదరాబాద్.. పెట్టుబడులకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా తెలంగాణ**
**రూ.12,073 కోట్లతో హైదరాబాద్--విజయవాడ 602 లేన్ల జాతీయ రహదారి పనులకు త్వరలో ప్రారంభమయ్యేలా ఏర్పాట్లు**
**ఐఆర్సీ పై ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
హైదరాబాద్‌లో నవంబర్ 19 నుంచి 22వ తేదీ వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సీ ) జాతీయ సదస్సు ఏర్పాట్లపై శుక్రవారం డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఐఆర్సీ సెక్రటరీ జనరల్ రాహుల్ గుప్తా, ఐఆర్సీ డైరెక్టర్ సురేందర్ గర్గ్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ చీఫ్ ఇంజనీర్లు ధర్మారెడ్డి,వసంత్ నాయక్, బి.వి రావు,నర్సింగరావు పలువురు ఆర్ అండ్ బీ ఇంజనీర్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌ను హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, రవాణా, ఆహారం, ఆతిథ్యం, పర్యాటక ప్రాంతాల సందర్శన తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. రాబోయే గ్లోబల్ సమ్మిట్ తరహాలో ఈ జాతీయ సదస్సు ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.

x=జ విజయవంతం కోసం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ లో నిర్వహించ బోయే "ఇన్వెస్ట్ తెలంగాణ"(గ్లోబల్ సమ్మిట్)లో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

**3,000 మంది ప్రతినిధులు.. 400 ఎగ్జిబిషన్ స్టాళ్లు**
ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మంత్రులు, కార్యదర్శులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇంజనీర్లు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి రహదారుల నిపుణులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు కలిపి సుమారు 3,000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని మంత్రి తెలిపారు. హైటెక్స్‌లో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా రహదారుల నిర్మాణం, ఆధునిక సాంకేతికత, భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరగనున్నాయని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, నిపుణులు ఒకే వేదికపై సమావేశం కావడం వల్ల తెలంగాణకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించడంతో పాటు పెట్టుబడులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం



వ్యక్తం చేశారు.

**అతిథుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**
సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం ప్రతి అతిథికి, విమానాశ్రయంలో స్వాగతం పలకడం నుంచి తిరుగు ప్రయాణంలో విమానం ఎక్కించే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందించేలా, విభాగాల వారిగా నోడల్ అధికారులను నియమించుకొని పర్యవేక్షణ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్లు, వారికి కేటాయించిన ఇంచార్జి బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ప్రోగ్రాం సక్సెస్ చేయాలని సూచించారు.

**నాలుగు రోజుల కార్యక్రమాల షెడ్యూల్**
నవంబర్ 19వ తేదీ ఉదయం 11 గంటలకు x=జ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. తాను, రాష్ట్రానికి చెందిన ఇతర మంత్రులు, ఇతర రాష్ట్రాల మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ప్రముఖులు కూడా పాల్గొంటారని చెప్పారు.

ఆ తర్వాత రహదారుల నిర్మాణం, భద్రత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై అంతర్గత చర్చలు, నిపుణులతో గ్రూప్ డిస్కషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఐఐటీ విద్యార్థులు, తెలంగాణలోని ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు, రహదారుల రంగ నిపుణులను కూడా ఈ చర్చల్లో భాగస్వాములను చేస్తామని చెప్పారు.

నవంబర్ 19వ తేదీ రాత్రి హైటెక్స్‌లో ముఖ్యమంత్రి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు, నిపుణులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తారని తెలిపారు. నవంబర్ 20న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో చర్చలు కొనసాగుతాయని, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాఖాధిపతులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. నవంబర్ 21న ముగింపు కార్యక్రమం నిర్వహించి, గవర్నర్‌ను కూడా ఆహ్వానిస్తామని తెలిపారు. నవంబర్ 22వ తేదీ మధ్యాహ్నం ప్రతినిధుల తిరుగు ప్రయాణాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు**
తెలంగాణ రాష్ట్రంలో ఐఆర్సీ నిర్వహించాలని తాను వ్యక్తిగతంగా, లేఖ ద్వారా చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో ఆరు సార్లు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిర్వహించగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ కార్యక్రమం ఇక్కడ జరగడం ఇది రెండోసారి అని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాలు హైదరాబాద్‌కు రావడం రాష్ట్ర ప్రతిష్టను పెంచడంతో పాటు, తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన గమ్య స్థానంగా నిలుస్తుందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయిన తర్వాత హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో విశ్వనగరంగా ఎదుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించే కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**త్వరలో హైదరాబాద్--విజయవాడ 602 లేన్ల రహదారి పనులు**
హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం చీఎ-65ను ఆరు ప్రధాన లేన్లు, రెండు సర్వీస్ లేన్లతో విస్తరించేందుకు రూ.12,073 కోట్లతో ఇప్పటికే ఆమోదం లభించిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సాంకేతిక కమిటీల ప్రక్రియ పూర్తయిందని, కేంద్ర మంత్రివర్గ కమిటీ ఆమోదం పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సీ ) కార్యక్రమంలో, గుజరాత్‌లో జరిగిన చింతన్ శివిర్--2026లో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఈ ప్రాజెక్టును వేగవంతం చేయాలని కోరినట్లు వెల్లడించారు. తుది అనుమతులు లభించిన వెంటనే రెండు నెలల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనుల ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రస్తుతం ఈ రహదారిపై ట్రాఫిక్ భారీగా పెరిగిందని, అనేక ప్రమాదకర ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని చెప్పారు. రహదారి విస్తరణతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రోడ్డు భద్రత మెరుగుపడుతుందని, పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని వివరించారు.

=== ఉత్తర భాగ భూ సేకరణ పూర్తి...

తెలంగాణ అభివృద్ధికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (===) ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. సంగారెడ్డి--నర్సాపూర్--తూప్రాన్--గజ్వేల్--జగదేవ్‌పూర్--భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే రెండుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ, భూసేకరణ పూర్తికాకపోవడంతో వాటిని రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం భూసేకరణ పూర్తయిన నేపథ్యంలో మరోసారి టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్ ) ప్రక్రియను కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఉత్తర భాగానికి త్వరితగతిన ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదాలు లభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు వెల్లడించారు.

హైదరాబాద్ చుట్టూ పూర్తి రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి === దక్షిణ భాగాన్ని కూడా ఉత్తర భాగంతో సమానంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక పార్కులు, రేడియల్ రోడ్లు తదితర భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి దక్షిణ ఆర్ఆర్ఆర్ కీలకంగా మారుతుందని వివరించారు.

**చీఎ-765పై మన్ననూరు--శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్**
హైదరాబాద్--శ్రీశైలం చీఎ-765లోని నల్లమల అటవీ ప్రాంతంలో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలని మంత్రి కోరారు. సుమారు రూ.7,600 కోట్ల అంచనా వ్యయంతో 52 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధమైందని తెలిపారు.

టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో రహదారి విస్తరణకు ఎదురవుతున్న సమస్యలకు ఈ ఎలివేటెడ్ కారిడార్ పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంతో పాటు నల్లమల అటవీ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని వివరించారు. ప్రాజెక్టుకు కేంద్ర స్థాయిలో అవసరమైన ఆమోదాలు త్వరగా లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గ్లోబల్ సమ్మిట్ స్థాయిలో ఐఆర్సీ నిర్వహణ**
ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌ను కేవలం ఒక సమావేశంగా కాకుండా, తెలంగాణ రహదారుల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రోడ్డు భద్రత, పెట్టుబడుల ఆకర్షణకు ఉపయోగపడే వేదికగా తీర్చిదిద్దాలని మంత్రి అధికారులకు సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతినిధులకు తెలంగాణ ఆతిథ్య సంప్రదాయాన్ని చాటిచెప్పేలా ఏర్పాట్లు చేయాలని, ప్రతి విభాగం బాధ్యతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సదస్సు ద్వారా హైదరాబాద్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని, తెలంగాణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐరాసలో ప్రపంచ పత్తి దినోత్సవం

**భారత్--మాలి సంయుక్త నిర్వహణలో సుస్థిరత, రైతుల ఉపాధిపై చర్చ**




**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ట్రైనెట్ న్యూస్):**
పత్తి రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం, విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా భారత్, మాలి దేశాలు ప్రపంచ పత్తి దినోత్సవ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించాయి. అక్టోబర్ 7న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో 'సుస్థిరత కోసం పత్తి: జీవనోపాధి, విలువ జోడింపు, భాగస్వామ్యం' అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది.

ఐరాస సాధారణ సభ 75/318 తీర్మానం ద్వారా అక్టోబర్ 7ను ప్రపంచ పత్తి దినోత్సవంగా ప్రకటించింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థికాభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్యం, పేదరిక నిర్మూలనలో పత్తి పాత్రను ఈ దినోత్సవం తెలియజేస్తోంది. కార్యక్రమంలో భారత పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని స్వాగతోపన్యాసంలో మహాత్మాగాంధీ పత్తి, చరఖాలను స్వావలంబన, ఆత్మగౌరవం, భారత స్వాతంత్ర్య పోరాటంతో అనుసంధానించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉత్పత్తిదారుల జీవనోపాధికి మద్దతు, విలువ జోడింపు--మార్కెట్ అవకాశాల విస్తరణ, సుస్థిరత, సాంకేతికత--భాగస్వామ్యాల బలోపేతం అనే నాలుగు ప్రాధాన్యాలను వివరించారు. అందుబాటు ధరల్లో ముడిపదార్థాలు, ఆర్థిక వనరులు, చిన్న సంస్థలకు సహకారం అవసరమని పేర్కొన్నారు.

మాలి శాశ్వత ప్రతినిధి ఇస్సా కాన్‌ఫురూ మాట్లాడుతూ తమ దేశ ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ జీవనోపాధికి పత్తి ఎంతో కీలకమన్నారు. పరిమిత ప్రాసెసింగ్ సామర్థ్యం, ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ ప్రవేశ సమస్యలు, వాణిజ్యాన్ని ప్రభావితం చేసే మద్దతు విధానాలు సవాళ్లుగా ఉన్నాయని తెలిపారు. దేశీయ ప్రాసెసింగ్, ఉపాధిని పెంచేందుకు పరస్పర ప్రయోజనకర భాగస్వామ్యాలను స్వాగతిస్తూ, భారత్‌ను ముఖ్య భాగస్వామిగా పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని బోల్పూర్ కాంతా ఎంబ్రాయిడరీ అనుభవాన్ని ఎంపీ అసిత్ కుమార్ మాల్ వివరించారు. సంప్రదాయ హస్తకళలు పత్తి ఉత్పత్తులకు అదనపు విలువను కల్పించడంతోపాటు మహిళల ఉపాధి, పునర్వినియోగానికి తోడ్పడుతున్నాయని చెప్పారు. కళాకారులకు న్యాయమైన పారితోషికం, తక్కువ వ్యయంతో రుణాలు, డిజైన్ సహకారం, మార్కెట్ అవకాశాలు అవసరమని సూచించారు.

తమిళనాడులో పత్తి అల్లిక దుస్తులు, వస్త్ర తయారీ రంగాల అభివృద్ధిలో చిన్న సంస్థలు, ఉమ్మడి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన కార్మికుల పాత్రను ఎంపీ ఎల్.కె. సుధీశ్ వివరించారు. పీఎం మిత్ర పథకం కింద అభివృద్ధి చేస్తున్న సమీకృత టెక్స్‌టైల్ పార్కుతోపాటు వస్త్ర ప్రాసెసింగ్‌లో మురుగునీటి శుద్ధి, పునర్వినియోగ చర్యలను ప్రస్తావించారు.

కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పద్మిని సింగ్లా మాట్లాడుతూ ప్రపంచంలో ప్రధాన పత్తి ఉత్పత్తి, వినియోగ దేశాల్లో భారత్ ఒకటని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు ఈ రంగం ప్రాధాన్యాన్ని వివరించారు. 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ', 'కస్తూరి కాటన్ భారత్' కార్యక్రమాల ద్వారా ఉత్పాదకత, నాణ్యత, ఉత్పత్తి మూలాన్ని గుర్తించే వ్యవస్థలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.

వివిధ దేశాల ప్రతినిధులతోపాటు ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ న్యూయార్క్ అనుసంధాన కార్యాలయ డైరెక్టర్ అంజెలికా జాకోమ్, అంతర్జాతీయ పత్తి సలహా కమిటీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కేశవ్ ఆర్. క్రాంతి ప్రసంగించారు. పత్తి విలువ గొలుసుల బలోపేతం, చిన్న రైతులు--కళాకారులకు మద్దతు, ప్రాసెసింగ్ సామర్థ్యం, మార్కెట్ అవకాశాలు, ఆధునిక శాస్త్ర సాంకేతిక వినియోగంపై చర్చించారు.

ఈ సందర్భంగా భారత నిపుణ కళాకారుడి మార్గదర్శకత్వంలో పాల్గొన్నవారు పత్తి వస్త్రంపై పెన్ కలంకారీ కళను స్వయంగా అభ్యసించారు. ఈ ప్రదర్శన భారత హస్తకళా సంప్రదాయాల వైభవాన్ని చాటింది.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ బృందం యూరప్ స్టడీ టూర్ విజయవంతం

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేతలు, అభిమానుల ఘన స్వాగతం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
తెలంగాణ శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ యూరప్ పర్యటన విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఆధ్వర్యంలో చేపట్టిన స్టడీ టూర్ ను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం ఉదయం 9 గంటలకు శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కి వికారాబాద్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు.

యూరప్ పర్యటనలో భాగంగా జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ దేశాల్లో పలు అధ్యయన కార్యక్రమాల్లో స్పీకర్ బృందం పాల్గొంది. స్టడీ టూర్ లో భాగంగా ఆయా దేశాల పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, చట్టాల రూపకల్పన విధానాలు, శాసనసభల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, చట్టాల రూపకల్పన విధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు వంటి అనేక కీలక అంశాలపై స్పీకర్ బృందం అధ్యయనం చేసింది. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి స్పీకర్ బృందం యూరప్ పర్యటనలో విదేశీ ప్రతినిధులకు, పెట్టుబడిదారులకు వివరించింది. ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న సహాయ, సహకారాలు, భద్రత, పారదర్శక విధానాల గురించి వివరించి, వారిలో భరోసా కల్పించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా చేపట్టిన యూరప్ పర్యటన విజయవంతమైందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. స్పీకర్ తో పాటు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు గారు కూడా విదేశీ పర్యటన పూర్తి చేసుకుని, హైదరాబాద్ కు చేరుకున్నారు. వీరందరికీ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా స్పీకర్ ప్రసాద్ కుమార్ చేపట్టే కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.

# సింథటిక్ మాంజా విక్రయిస్తే షాపుల లైసెన్సులు రద్దు చేయాలి

**పాలపిట్టల రక్షణకు పటిష్ట చర్యలు.. అటవీ దళాల అధిపతి వినయ్‌కుమార్**
**అరణ్యభవన్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
సింథటిక్ మాంజా విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంతో పాటు పాలపిట్టలు, ఇతర వన్యప్రాణుల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని అటవీ దళాల అధిపతి వినయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నిషేధిత సింథటిక్ మాంజా విక్రయించే దుకాణాల లైసెన్సుల రద్దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశాలపై శుక్రవారం అరణ్యభవన్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

**విక్రయాలపై ప్రత్యేక నిఘా**
సింథటిక్ మాంజా ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా అవుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా రాజస్థాన్, గుజరాత్ నుంచి వచ్చే సరఫరాలపై నిఘా పెంచాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు దుకాణాల యజమానులకు సింథటిక్ మాంజా విక్రయించరాదని ఆదేశాలు జారీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**ఈ-కామర్స్ సైట్లపైనా నిఘా**
ఆన్‌లైన్ వేదికల ద్వారా చైనా మాంజా విక్రయాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో సింథటిక్ మాంజా విక్రయాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. సింథటిక్ మాంజా నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాలు సహా అన్ని బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.




విద్యార్థులకు అవగాహన కల్పించాలి
చైనా మాంజా వినియోగం వల్ల మనుషులు, పక్షులకు కలిగే ప్రమాదాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పాఠశాల విద్యాశాఖ అవగాహన కల్పించాలని తెలిపారు. బస్సుల్లో సింథటిక్ మాంజా అక్రమ రవాణా లేదా పాలపిట్టలు, ఇతర వన్యప్రాణుల తరలింపును గుర్తిస్తే అటవీ శాఖ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించేలా బస్సు డ్రైవర్లు, కండక్టర్లకు సూచనలు ఇవ్వాలన్నారు.

కైట్ ఫెస్టివల్‌లో అనుమతించొద్దు
పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కైట్ ఫెస్టివల్‌లో చైనా మాంజా వినియోగంపై స్వచ్ఛంద సంస్థల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని సమావేశంలో ప్రస్తావించారు. ఈసారి ఉత్సవాల్లో సింథటిక్ మాంజాను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని, గుర్తించిన వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

పాలపిట్టలను పంజరాల్లో ఉంచొద్దు
దుర్గా మండపాల వద్ద పాలపిట్టలను పంజరాల్లో ఉంచి ప్రదర్శించకుండా చర్యలు తీసుకోవాలని వినయ్‌కుమార్ ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని దేవాలయాల వద్ద ఈ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని పేర్కొన్నారు. వన్యప్రాణుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సీసీఎఫ్ లు ప్రియాంక వర్గీస్, క్షితిజ, సీఎఫ్ ప్రసాద్ పోలీసు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, పాఠశాల విద్య, సినిమాటోగ్రఫీ, సమాచార ప్రసార, విద్యుత్తు, కాలుష్య నియంత్రణ మండలి, పర్యాటక శాఖలతో పాటు ఇతర శాఖల

# తెలంగాణలో మెడికల్ వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముందే డీపీఆర్‌లు సిద్ధం చేయాలి**

**మెడికల్ టూరిజం అభివృద్ధికి సింగిల్ విండో పోర్టల్ ఏర్పాటు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ,
అక్టోబర్ 9: తెలంగాణ టూరిజం పాలసీ 2025--30లో భాగంగా మెడికల్ వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మెడికల్ వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. తెలంగాణలో మెడికల్ టూరిజం అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండటం రాష్ట్రానికి అనుకూలమైన అంశాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణను మెడికల్ టూరిజం గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు వివరాలను వెల్లడిస్తూ, హైదరాబాద్‌లో 89 నాబ్



గుర్తింపు పొందిన ఆసుపత్రులు, 8 జేసీఐ గుర్తింపు పొందిన ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. మధ్యప్రాచ్య దేశాలు, ఆఫ్రికా దేశాలు సహా వివిధ దేశాల నుంచి వైద్య చికిత్సల కోసం రోగులు హైదరాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికత, ఆధునిక పరికరాలు, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం వల్ల అంతర్జాతీయ టూరిస్టులను మరింతగా ఆకర్షించే అవకాశం ఉందని వివరించారు.

మెడికల్ టూరిజం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల అవకాశాలు, అంతర్జాతీయ ప్రచారం, సేవల సమన్వయం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సి.ఎస్ సూచించారు. ఈ రంగానికి సంబంధించిన ప్రాజెక్టులను ఇన్వెస్ట్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ప్రోత్సహించాలని, అవసరమైన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను (ఖూ=ం) తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముందే సిద్ధం చేయాలని ఆదేశించారు.

వైద్య సేవలను సులభతరం చేసేందుకు వివిధ శాఖలు, ఆసుపత్రులు, సంబంధిత సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించాలని, మెడికల్ టూరిజం సేవల కోసం సింగిల్ విండో పోర్టల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్య సంప్రదింపులు, చికిత్స, ఆసుపత్రి సేవలు, అవసరమైన ఇతర సదుపాయాలు సులభంగా అందేలా వ్యవస్థలను రూపొందించాలని సూచించారు.

అలాగే అవయవ మార్పిడి చికిత్సలకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా మరింత క్రమబద్ధీకరించేందుకు, సంబంధిత అనుమతులు, సమన్వయం, సేవల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి మెడికల్ వెల్‌నెస్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముందే ప్రాధాన్యతా ప్రాజెక్టులు, పెట్టుబడుల ప్రతిపాదనలు, అమలు ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.

ఈ సమావేశంలో యూత్ సర్వీస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్త పట్నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో నేపథ్యంలో ఉద్యాన పంటల సాగుకు మరింత ప్రోత్సాహం

**ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరగడం శుభపరిణామం**

**కూరగాయల సాగును పెంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి**

**ఆయిల్ పామ్ అంతరపంటగా కోకో సాగుచేసే రైతుల సౌకర్యం కోసం కోకో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**

**ఆయిల్ ఫెడ్‌లో నియామకాలను వెంటనే పూర్తి చేయాలి**

**వ్యవసాయ మరియు ఉద్యానశాఖలో అమలు చేస్తున్న వ్యవసాయయాంత్రీకరణ పథకాన్ని ఏకీకృత నోడల్ ఏజెన్సీ ద్వారా అమలుకు ఆదేశాలు**

**అధికారులతో సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,
అక్టోబర్ 9: ఎల్‌నినో నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ, ఉద్యాన పంటల సాగుకు మరింత ప్రోత్సాహం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సచివాలయంలో ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలో ఉద్యాన పంటల పథకాల అమలు, ఆయిల్ పామ్ సాగు పురోగతి తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు.

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరగడం శుభపరిణామం...లి
రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరుగుతుండటం సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. గతంతో పోలిస్తే స్పైసెస్ సాగు 65 శాతం, ఎర్రమిరప సాగు 83 శాతం, ఇతర సుగంధ ద్రవ్యాల సాగు 192 శాతం, పూల సాగు 198 శాతం పెరిగినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటల సాగులో నమోదవుతున్న ఈ పురోగతిని కొనసాగించడంతో పాటు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

కూరగాయల సాగును పెంచాలి.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలి
రాష్ట్రంలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని కూడా గణనీయంగా



పెంచాలని మంత్రి సూచించారు. కూరగాయల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, ఉత్పత్తి పెంపుతో పాటు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. తెలంగాణలో పండించిన కూరగాయలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్రం ఎదగాలని, ఆ దిశగా ఉద్యాన శాఖ అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం...
రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు అనుకూలత ఉందని, కనీసం 10 లక్షల ఎకరాల్లోనైనా సాగు జరిగేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టే లక్ష్యంతో అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఆయిల్ పామ్ గెలల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతుల్లో ఈ పంట సాగుపై ఆసక్తి, డిమాండ్ పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన మొక్కలను సరఫరా చేసేందుకు నర్సరీల్లో ముందుగానే మొక్కలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మొక్కల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా, రైతులకు అవసరమైన సమయంలో మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉమ్మడి జిల్లాకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి...
ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అనుగుణంగా ప్రాసెసింగ్ సదుపాయాలను కూడా పెంచాలని మంత్రి తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం యోచిస్తుందని అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను సంక్రాంతి నాటికి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగులో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని కంపెనీలకు కేటాయించిన జిల్లాల రద్దు చేసేందుకు వెనుకాడవద్దని మంత్రి స్పష్టం చేశారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో కంపెనీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ అంతరపంటగా కోకో సాగుకు ప్రోత్సాహం...లి
రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఆయిల్ పామ్ తోటల్లో అంతరపంటగా కోకో సాగు చేస్తూ రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కోకో పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతుల్లో సాగుపై మరింత ఆసక్తి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. తొలిదశలో అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో కోకో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఏకీకృత నోడల్ ఏజెన్సీ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ అమలు...
వ్యవసాయ మరియు ఉద్యానశాఖలో అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని వేరువేరుగా కాకుండా ఏకీకృత నోడల్ ఏజెన్సీ ద్వారా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆయిల్ ఫెడ్‌లో నియామకాలను వేగవంతం చేయాలి...
ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆయిల్ ఫెడ్‌లో ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, అక్టోబర్ నెలాఖరులోగా నియామకాలకు సంబంధించిన ప్రాథమిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తదుపరి రెండు, మూడు నెలల్లో నియామక ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్రమోహన్, ఉద్యాన శాఖ ఎం.డీ, ఆయిల్ ఫెడ్ ఎం.డీ శ్రీమతి యాస్మిన్ బాషా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల నిరసనలపై కావాలనే లైంగిక వేధింపుల కేసులు పెట్టారు

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**హైదరాబాద్ అక్టోబర్ 9**
నిరసనల విషయం లో కాంగ్రెస్ ద్వంద్వ నీతి ప్రదర్శిస్తోందనీ మండిపడ్డారు రాహుల్ ఢిల్లీ లో నిరసనలు చేస్తుంటే తెలంగాణ లో నిరసనలు చేస్తున్న ప్రతిపక్షం పై రేవంత్ కేసులు పెడుతున్నాడు రాహుల్ ఢిల్లీలో మహిళా పోలీసుల పై అనుచితంగా ప్రవర్తించారనీ అసెంబ్లీ ముందు మా ఎమ్మెల్యేల నిరసనలపై కావాలనే లైంగిక వేధింపుల కేసులు పెట్టారనీ రాహుల్‌గాంధీకి ఒక న్యాయం..తెలంగాణలో ఒక న్యాయమాబీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తుంటే పోలీసులు అడ్డుకున్నారనీ వివరించారు ప్రభుత్వం సర్కార్ నడుపుతుందా..సర్కస్ నడుపుతుందారాహుల్‌గాంధీ రాజ్యాంగం పట్టుకుని నీతులు చెబుతారనీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇక్కడ అక్రమ కేసులు పెడుతున్నారు ...కరెంట్ లేక రైతులు ధర్నాలు చేస్తుంటే పట్టించుకోవడం లేదుట్రాన్స్‌ఫార్మర్ డీడీలు గతం లో ఐదు వేలు ఉంటె రూ. 10 వేలు చేశారనీ కేటీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ సరిపోరు ఫార్మ్ హౌజులు ఆస్తులు అంటూ రేవంత్ డై వర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు రాహుల్ గాంధీ తెలంగాణ లో ప్రతిపక్షం పట్ల రేవంత్ అనుసరిస్తున్న వైఖరి ని నిలదీయాలనీ డిమాండ్ చేశారు తాను ఢిల్లీలో స్వేచ్ఛగా నిరసనలు చెస్తున్నట్టే బీ ఆర్ ఎస్ ఆందోళనలు స్వేచ్ఛగా జరిగేలా చూడాలని రేవంత్ కు ఆదేశించాలన్నారు ఎల్ ఓ పి హుందాతనం రాహుల్ ప్రదర్శించడం లేదనీ ప్రియాంక గాంధీ కూడా పోలీసుల పై దురుసుగా ప్రవర్తించారు సీఎం హోదా లో రేవంత్ ఢిల్లీ లో ధర్నా లో కూర్చుని నీతులు చెబుతున్నారనీ మండిపడ్డారు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ఖూనీ అని అంటున్న రేవంత్ తెలంగాణ లో ఏం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు రాహుల్ గాంధీ లాగే బీ ఆర్ ఎస్ తెలంగాణ లో ఆందోళనలు చేపడితే రేవంత్ పోలీసులను ప్రయోగించడం మానుకోవాలి .స్పీకర్ ప్రసాద్ కుమార్ నాకు



పరువు నష్టం నోటీసులు పంపారనీ స్పీకర్ గౌరవానికి వ్యతిరేకంగా నేను మాట్లాడలేదన్నారు స్పీకర్ దానం నాగేందర్ విషయం లో తీసుకున్న నిర్ణయాన్ని హై కోర్టు ,సుప్రీం కోర్టులు తప్పు పట్టాయి .వాటికి కూడా స్పీకర్ నోటీసులు జారీ చేస్తారా ?రేవంత్ పాలన మీద దృష్టి పెట్టి డైవర్షన్ రాజకీయాలు మానుకుంటే మంచిది మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డీ మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలపై పెట్టిన లైంగిక వేధింపుల కేసును వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు పెట్టాల్సి వస్తే రాహుల్ గాంధీ పైనే లైంగిక వేధింపుల కేసు పెట్టాలి బీజేపీ నేతలు ఓట్ చోరీ చేస్తుంటే రేవంత్ రెడ్డి కరెంటు చోరీ చేస్తున్నాడనీ వ్యక్తం చేశారు రైతు బంధు చోరీ చేశారు ..రైతు బీమా చోరీ చేసాడనీ కేసీఆర్ కిట్ చోరీ చేశాడు రేవంత్ పాలన మొత్తం చోరీ పాలన అయ్యిందనీ మండిపడ్డారు అసెంబ్లీ వద్ద బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల పై పోలీసులు జులుం చేస్తే రాహుల్ గాంధీ ఢిల్లీ లో పోలీసుల పై జులుం చేశారన్నారు రాహుల్ గాంధీ మా ఎమ్మెల్యేల పై రేవంత్ పెట్టిన అక్రమ కేసులకు సారీ చెప్పాలి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజాస్వామ్యం లేదు రాహుల్ గాంధీ నీతులు రాష్ట్రంలో అమలు కావడం లేదనీ అన్నారు రేవంత్ రెడ్డి కి ప్రజా సమస్యలు పరిష్కరించడం చేత కాక డై వెర్షన్ రాజకీయాలు చేస్తున్నారనీ కరెంటు సరిగా లేక పంటలు ఎండిపోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదు సాగునీటి రంగం లో ప్రభుత్వ అలసత్వం రైతులకు శాపం లా మారుతోందనీ ఇకనైనా పాలన పై రేవంత్ దృష్టి పెట్టి చిల్లర రాజకీయాలు మానాలనీ డిమాండ్ చేశారు కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒంటెద్దు నరసింహ రెడ్డి మాట్లాడుతూ సీఈసీ బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తోందనీ విమర్శించారు ..ూ×= పేరుతో చాలా చోట్ల ఓట్లు తొలగిస్తున్నారు.ఎలక్షన్ కమిషన్ జారీ చేసే ఫామ్ రాజ్యాంగబద్ధంగా నిర్ణయించబడిందిమార్పు చేయడానికి ఎలక్షన్ కమిషన్‌కు కూడా అధికారం లేదనీ స్పష్టం చేశారు కొత్త ఓటర్ల నమోదుకు ఫామ్ 6, ూ×=లో ఓటు కోల్పోతే వాళ్లు కూడా..ఫామ్ -6తో దరఖాస్తు చేసుకోవచ్చు దేశంలో ఉన్న ఈఆర్‌ఓలకు ఎవరికి కూడా ఈసీ నెట్‌తో అనుమతి లేదనీ డైరెక్ట్‌గా కేంద్ర ఎన్నికల సంఘంతోనే ఉంది రోహింగ్యాల ఓట్లు తీసివేయండి..మేం వద్దంటలేంనిజమైన భారతీయ పౌరుల ఓట్లు తీసివేయడానికి హక్కు లేదనీ అన్నారు దేశ ఎన్నికల సంఘాన్ని వెనుకేసుకోవడానికి బీజేపీ నేతలకు ఏం సంబంధం.ఇతర పార్టీలపై రాజకీయంగా దాడి చేస్తున్నారనీ ధ్వజమెత్తారు రాజ్యాంగాన్ని అవహేళన చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు అని .ఏ ఆర్టికల్ అడ్డం పెట్టుకుని దేశంలో ఎలాంటి కారణాలు లేకుండా.ఎన్ని రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరప్ చేసింది కాంగ్రెస్ పార్టీ సీఈసీ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు (ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ నేతలు కంచర్ల కృష్ణా రెడ్డి ,రామచంద్రు నాయక్ ,ధర్మేందర్ రెడ్డి ,పడాల సతీష్ ,మహిపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు )

## రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



హైద్రాబాద్, ట్రైనెట్, న్యూస్, అక్టోబర్,9.
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా నిర్వహించారు.తార్నాక లోని రైల్వే డిగ్రీ కళాశాలలో 1985 బ్యాచ్ తెలుగు మీడియం విద్యార్థులు శుక్రవారం పాట్నీ తాజ్ మహల్ హోటల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులుగా ఉన్న సమయంలోని కళాశాల తరగతి గదులలో గడిపిన తమ తమ మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.అందరూ కలసి ఒక్క చోట భోజనం చేస్తూ కబుర్లు చెప్పుకున్నారు.కార్యక్రమంలో భాగంగా తోటి విద్యార్థిని ఫణీశ్వరి జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు.సమ్మేళనానికి జగదీష్,శంకర్, రవీందర్ రెడ్డి ,సుబ్రమణ్యం,వెంకటస్వామి, నర్సింగ్ రావు, శేషగిరిరావు, పద్మ,పుష్పలత లు హాజరయ్యారు.

## ఆడబిడ్డలకు డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 09:
రాష్ట్రం లోని ఆడ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు బిడ్డలందరికీ
తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలందరూ ఆటపాటలతో అత్యంత వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత. తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ప్రజల సాంస్కృతిక వైభవాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగలో ఎన్నో సామాజిక అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు.
తెలంగాణ ఆత్మగౌరవానికి, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ప్రకృతిని ఆరాధించే తెలంగాణ సంస్కృతికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు.
బతుకమ్మ సంబురాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ప్రవాసి ప్రజావాణిని సందర్శించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:
రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం ప్రవాసి ప్రజావాణిని శుక్రవారం సందర్శించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ ఉక్రెయిన్ యుద్ధంలో 39 రోజుల క్రితం సెప్టెంబర్ 1న మృతి చెందగా... మృతదేహం



తరలింపు కోసం, రూ. 6 లక్షలు చెల్లించాలని ఉక్రెయిన్ ఎంబసీ సూచించిన నేపథ్యంలో సహాయం కోసం మృతుని భార్య భార్గవి, తల్లి గంగు, గ్రామ సర్పంచ్ బత్తుల గంగాధర్ తో కలిసి శుక్రవారం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించారు. సీఎంఓ అధికారులతో మాట్లాడి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
సీఎం ప్రజావాణిలో 127 దరఖాస్తులు
మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 260వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 16 గ్రూపులు, 591 మంది ద్వారా 127 దరఖాస్తులు అందాయి.
రెవెన్యూ శాఖకు 47, విద్యుత్ శాఖకు 15, హోం శాఖకు 14, ఇతర శాఖలకు 51 దరఖాస్తులు అందాయి.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎవరు దొంగిలించలేని సంపద "విద్య" మాత్రమే,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య,**



ఎవరు దొంగిలించలేని సంపద "విద్య" మాత్రమేనని, విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకలితో ఉంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై ఏకాగ్రత తగ్గుతుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేందుకు ఆకలి సమస్య లేకుండా రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యతో ఏదైనా సాధించవచ్చు అని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఎవరు దొంగిలించలేని సంపద విద్య మాత్రమేనని, విద్య పంచేకొద్దీ పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అల్పాహార పథకాన్ని చేపట్టిందని, బాలికలు రక్తహీనత సమస్యతో బాధపడకుండా అల్పాహారం, మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణను అందిస్తున్నామని, ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విద్య సంస్థలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టు లపై అవగాహన కలిగి ఉండాలని, ఇంగ్లీషు భాష పై పట్టు



సాధించాలని, చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగం, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.

**ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.**

లి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో హియరింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించి పరిశీలించాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో ఉండకూడదని

# పూలను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకం

**•బతుకమ్మ వేడుకలతో భావితరాలకు తెలంగాణ సంప్రదాయాల పరిచయం**

**•చౌటుప్పల్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మి**

పూలను దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకు ప్రత్యేకమని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. మన పూర్వీకులు అందించిన సంస్కృతి సంప్రదాయాలు పండుగల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 30 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందన్నారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పూజించడం మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా చిన్నారులకు మన పండుగల విశిష్టత ఆచార వ్యవహారాలు సంస్కృతీ సంప్రదాయాల గురించి తెలియజేయడం సంతోషకరమైన విషయమన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థినులు తమ స్వగ్రామాలకు వెళ్లి నానమ్మలు అమ్మమ్మలు చెప్పే పాతకాలపు కథలు ఆచారాలు సంప్రదాయాల గురించి తెలుసుకోవాలని సూచించారు. మన మూలాలను తెలుసుకోవడంతో పాటు వాటిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

దేవుడిచ్చిన శక్తి ఉన్నంతవరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజానికి పేద ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటామని కోమటిరెడ్డి లక్ష్మి పునరుద్ఘాటించారు. ప్రజలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో కోమటిరెడ్డి లక్ష్మితో పాటు చౌటుప్పల్ మున్సిపల్ మహిళా ప్రజాప్రతినిధులు మహిళలు పలువురు ముఖ్య నాయకులు విద్యార్థినులు పాల్గొన్నారు

# ఓటు హక్కుల కోసం కాంగ్రెస్ సమరశంఖం

**•ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: బోమనపల్లి అశోక్ రెడ్డి**

ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని టీపీసీసీ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బోమనపల్లి అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో అశోక్



రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ఈ ప్రక్రియ పేరుతో ఓటరు జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చి, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళలకు రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరు

**•మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఇద్దరు మహిళలకు లబ్ధి**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద మల్కాజిగిరికి చెందిన ఇద్దరు మహిళలకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఫాతిమా, ఇక్రమునిస బేగంలకు రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష మంజూరైంది. కుట్టుపని, బోటిక్ వ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం 100 శాతం రాయితీపై ఈ సహాయాన్ని అందించింది.

మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో 183వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



సహకారంతో అర్హులైన మహిళలను గుర్తించి, ప్రభుత్వ పథకాల ద్వారా వారికి ప్రయోజనం చేకూరేలా కృషి చేసినట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగి, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని నిర్దేశించిన స్వయం ఉపాధి కార్యకలాపాలకే వినియోగించాలని, వ్యాపారం ప్రారంభించిన అనంతరం వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ ఈ నెల 8న ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో గౌస్, ఆసిఫ్, కొండగౌడ్, సుధాకర్, మహేందర్ గౌడ్, గణేష్, నగేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్‌జిత్ గౌడ్, సంజయ్, పార్థసారధి, నరేష్ సచారి, రాజు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవత్ పల్లిలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు

**•చిన్నారులతో కలిసి బతుకమ్మను పూజించిన మహిళలు**

నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చిన్నారులను కూర్చోబెట్టి పండుగ విశిష్టతను తెలియజేస్తూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ రెడ్డి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లలిత పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి కరుణ ఝాన్సీ భాగ్యమ్మ, ఆయమ్మ స్వాతి పాఠశాల విద్యార్థులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు పాల్గొనడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

ఈ సందర్భంగా మహిళలు ఉపాధ్యాయులు చిన్నారులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకతని తెలంగాణ సంస్కృతిలో ఈ పండుగకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు.

మన పూర్వీకులు అందించిన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు మన పండుగల



గొప్పతనాన్ని పరిచయం చేయడం ద్వారా సంప్రదాయాలపై గౌరవం పెరుగుతుందని అన్నారు.

పాఠశాల అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్థులు కలిసి ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ద్వారా పిల్లల్లో ఐక్యత సామాజిక స్పృహ పెంపొందుతాయని పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేవత్ పల్లిలో మహిళలు చిన్నారులు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థుల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి. పూల బతుకమ్మల మధ్య పాటలు పూజలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# నాంపల్లి కేజీబీవీ పాఠశాలను సందర్శించి స్టోర్ రూమ్ తనిఖీ చేసిన తహసీల్దార్

**•తొమ్మిదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి విద్యాభ్యాసంపై ఆరా**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ) పాఠశాలను నాంపల్లి తహసీల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉంచిన వస్తువులు వాటి నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. వస్తువులను క్రమపద్ధతిలో భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించి స్టోర్ రూమ్ నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో తహసీల్దార్ ముఖాముఖిగా మాట్లాడారు. వారి విద్యాభ్యాసం చదువులో ఎదురవుతున్న ఇబ్బందులు పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారి విద్యా ప్రగతికి సంబంధించిన విషయాలపై చర్చించారు. పాఠశాల నిర్వహణ విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు విద్యా వాతావరణం వంటి అంశాలను పరిశీలించడంలో భాగంగా ఈ సందర్శన చేపట్టారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలోని సౌకర్యాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని ఈ పర్యటన ప్రాధాన్యంగా నిలిపింది.

ఈ సందర్భంగా పాఠశాల స్టోర్ రూమ్‌ను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా పాఠశాల పరిస్థితులను తహసీల్దార్ పరిశీలించారు

# తిరుమలగిరి గ్రామంలో రీ-సర్వే పనులను పరిశీలించిన తహసీల్దార్ సర్వేయర్

**•సర్వే నంబర్ 12 వద్ద క్షేత్రస్థాయిలో తనిఖీ**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో కొనసాగుతున్న భూ పునఃసర్వే (రీ-సర్వే) పనులను తహసీల్దార్ సర్వేయర్‌తో పాటు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సర్వే నంబర్ 12 వద్దకు వెళ్లి రీ-సర్వే పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న స్థలాన్ని పరిశీలించి భూములకు సంబంధించిన సర్వే వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. భూముల సరిహద్దులను గుర్తించడం సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడం వంటి అంశాలు రీ-సర్వే ప్రక్రియలో కీలకమైనవి. ఈ నేపథ్యంలో అధికారులు నేరుగా సర్వే స్థలాన్ని సందర్శించి పనుల వివరాలను పరిశీలించారు.

భూ పునఃసర్వే ద్వారా భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయడం భూ సరిహద్దుల విషయంలో స్పష్టత తీసుకురావడం భవిష్యత్తులో తలెత్తే భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం లక్ష్యంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

తిరుమలగిరి గ్రామంలోని సర్వే నంబర్ 12 వద్ద తహసీల్దార్ సర్వేయర్ ఇతర సంబంధిత అధికారులు చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో రీ-సర్వే పనుల వివరాలను తనిఖీ చేశారు

# నవరాత్రి ఉత్సవాలకు నోముల ప్రకాశ్‌రావు, ఏడుకొండలుకు ఆహ్వానం

హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 9: విశ్వశాంతి యువజన సంఘం, శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని నోముల ప్రకాశ్‌రావు, ఏడుకొండలును కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.ఎం. మల్లేష్, గోవింద్, యాదగిరి, రాజమౌళి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన- సమాచార హక్కు చట్టం.

**సమాచార దర్పణం బ్రోచర్ ఆవిష్కరణ**
**రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా**
**ముందస్తు సమాచార వెల్లడి, సకాలంలో సమాధానాలు, పౌర కేంద్రిత పాలనతో ప్రజల్లో విశ్వాసం మరింత బలోపేతం**

**హైదరాబాద్ అక్టోబర్ 9**
సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది మన ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన వంటిదని, పారదర్శకత, జవాబుదారీతనం, పాలనలో ప్రజల భాగస్వామ్యానికి బలమైన పునాది అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు 2026లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాచార హక్కు చట్టం, 2005 అమలులోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలంటే పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలని గవర్నర్ పేర్కొన్నారు. 2005లో అమలులోకి వచ్చిన చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య పౌరులు పాలనా వ్యవస్థను ప్రశ్నించి, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా కోరే అధికారం పొందారని తెలిపారు.సమాచార హక్కు కింద దాఖలయ్యే ప్రతి దరఖాస్తు కేవలం ఒక కాగితం లేదా దరఖాస్తు మాత్రమే కాదని, దాని వెనుక ఒక సమస్య, హక్కుల కోసం విన్నపం లేదా న్యాయం కోసం చేసే ప్రయత్నం ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు. అందువల్ల ఈ చట్టం విజయాన్ని కేవలం దరఖాస్తులు, అప్పీళ్ల పరిష్కార సంఖ్యతోనే కాకుండా, పరిపాలనా విధానాల్లో తీసుకువచ్చే శాశ్వతమైన, పారదర్శకమైన మార్పులతో అంచనా వేయాలని సూచించారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) కింద ముందస్తు సమాచార వెల్లడి అత్యంత కీలకమని, అది ఈ చట్టానికి ఆత్మ వంటిదని గవర్నర్ అభివర్ణించారు. ప్రభుత్వ పథకాలు, విధానాలు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, నిరంతరం ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా అవసరమైన సమాచారం కోసం ప్రజలు సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేయాల్సిన అవసరం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.తెలంగాణ వంటి వైవిధ్యభరితమైన రాష్ట్రంలో సమాచారాన్ని తెలుగుతో పాటు ప్రజలకు అర్థమయ్యే ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంచాలని గవర్నర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళలు, దివ్యాంగులు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమాచార హక్కు చేరేలా చూడటం అందరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు.డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డేటా విశ్లేషణ, డిజిటల్ రికార్డుల నిర్వహణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా, సమ్మిళిత పద్ధతిలో వినియోగించడం ద్వారా సమాచార వ్యవస్థలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చని గవర్నర్ పేర్కొన్నారుప్రజా సమాచార అధికారులు (గ్రాxాలు), ప్రథమ అప్పీళ్ల అధికారులు ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిగణించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిర్ణీత గడువులోగా స్పష్టమైన, సముచిత కారణాలతో కూడిన సమాధానాలను నిష్పక్షపాతంగా, సున్నితత్వంతో అందించడం అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో పరిపాలనా పారదర్శకతకు, పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కులకు మధ్య సమతుల్యతను పాటించాలని పేర్కొన్నారు.ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సరైన మార్గదర్శకత్వం అందించడం, సుపరిపాలనను బలోపేతం చేయడం కోసం తెలంగాణ సమాచార కమిషన్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. ప్రతి పౌరుడు తన హక్కులను పూర్తి విశ్వాసంతో కోరగలిగేలా, ప్రతి ప్రభుత్వ సంస్థ బాధ్యతాయుతంగా, సున్నితత్వంతో విధులు నిర్వర్తించేలా పారదర్శకమైన, సాధికార తెలంగాణ నిర్మాణానికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సమాచార వెల్లడి, ప్రతి సకాలపు సమాధానం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తెలంగాణ సమాచార కమిషన్ రూపొందించిన 'సమాచార దర్పణం' వార్తాపత్రికను ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ సమాచార హక్కు ప్రతిజ్ఞ చేయించారు. సమాచార హక్కు చట్టం అమలులో విశేష కృషి చేసిన అధికారులు, విభాగాలకు గవర్నర్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. సమాచార హక్కు అవార్డుల ప్రదానం ఉత్తమ స్వచ్ఛంద సమాచార వెల్లడి విభాగంలో నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, టీజీ జెన్‌కో సీఎండీ హరీష్ అవార్డులు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అవార్డులు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన శాఖాధిపతి విభాగంలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అవార్డు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన సచివాలయ శాఖ విభాగంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అవార్డు అందుకున్నారు.ఉత్తమ ప్రజా సమాచార అధికారి విభాగంలో ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారి రామమూర్తి, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ నసీర్, మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అవార్డులు అందుకున్నారు.ప్రత్యేక విభాగంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, రామగుండం తహసీల్దార్ రవీందర్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కేవలం 15 నెలల్లో 30 వేల కేసులకు గాను 21 వేల కేసులను కమిషన్ పరిష్కరించిందని తెలిపారు. 24 శాఖల్లో పెండెన్సీని దాదాపు సున్నా స్థాయికి తీసుకువచ్చామని, ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆడిట్ ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నారు.2014 నుంచి 2023 వరకు పదేళ్ల వార్షిక నివేదికలను డిజిటల్ సాఫ్ట్ కాపీల రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నివేదికల సమస్యను పరిష్కరించామని తెలిపారు. 2024, 2025 సంవత్సరాల నివేదికలను తదుపరి ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా కమిషన్ నూతన లోగో ఆవిష్కరణ, 'సమాచార దర్పణం' వార్తాపత్రిక ప్రారంభం, హైబ్రిడ్ విధానంలో వర్చువల్ విచారణల నిర్వహణ వంటి చర్యలతో సంస్థాగత ఆధునికీకరణకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు.తక్షణ సమాచారాన్ని ఆశించే నేటి యువత, ముఖ్యంగా జెన్-జెడ్ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విభాగాలు సమాచారాన్ని ముందుగానే ప్రజలకు అందించాలని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం తప్పనిసరిగా చేపట్టాల్సిన స్వచ్ఛంద సమాచార వెల్లడి, సమర్థవంతంగా పనిచేసే ఆన్‌లైన్ సమాచార హక్కు పోర్టల్ ద్వారా ప్రజలకు సమాచారం సులభంగా అందుబాటులోకి రావాలని సూచించారు.ముఖ్యంగా రెవెన్యూ, మున్సిపల్ పరిపాలన వంటి అధిక భారంతో పనిచేసే శాఖల్లో అనవసర వ్యాజ్యాలను తగ్గించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళల సమాచార హక్కు వినియోగంలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హర్ మహేశ్ దత్ ఎక్కా, రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, వైష్ణవి మెర్ల,

# డబ్బులు దండుకునే పనిలో పడ్డారు

**కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్**

**హైదరాబాద్ అక్టోబర్ 9**
అక్రమ ఆస్తుల పై ఎన్ని ప్రశ్నలు అడిగినా సీఎం రేవంత్ రెడ్డి, వారి అనుచరుల నుంచి ఎలాంటి స్పందన ఉండడం లేదనీ అన్నారు ముఖ్యమంత్రి అందరి మీద బురద జల్లుతారు కానీ, ఆయనపై ఆరోపణలు వస్తే మాత్రం కనీసం సమాధానం లేదనీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని ప్రజలు ఆశిస్తే... వీళ్లు మాత్రం డబ్బులు దండుకునే పనిలో పడ్డారు నేను ఇవాళ మీడియా సమావేశం పెడుతోంటే... కాంగ్రెస్ సోషల్ మీడియా మొత్తం నాపై ఏదేదో పెడుతున్నారు, భయపడేది లేదనీ స్పష్టం చేశారు హెచ్ సీయూ విద్యార్థులు వీరోచితంగా పోరాడి కంచె 400 ఎకరాల గచ్చిబౌలి భూములను కాపాడుకున్నారు..కే టీ ఆర్ పోరాటం తో నాడు సుప్రీం కోర్టు కూడా రేవంత్ విధానాలను తప్పు బట్టింది అపుడు మెత్త బద్ద రేవంత్ రెడ్డి గుట్టు చప్పుడు కాకుండా తన క్రిమినల్ బ్రెయిన్ తో హైదరాబాద్ నగరం మధ్యలోని 817 ఎకరాల భూములను తాకట్టు పెట్టి 12,818 వేల కోట్లకు పైగా రుణం తీసుకున్నారనీ హైటెక్ సిటీ పక్కన ఇజ్జత్ నగర్, మొకిల, మియాపూర్, ఇంజాపూర్, చిలుకూరు, పఠాన్ చెరు, గాజుల రామారం, జవహర్ నగర్ ప్రాంతాల్లోని భూములను తాకట్టు పెట్టారురుణం కోసం మార్కెట్ విలువ కేవలం ఎకరాకు 15 కోట్లుగా చూపారు.వాస్తవానికి అక్కడ ఎకరం విలువ 150 కోట్ల కు పైనే ఉంటుందన్నారు 2026 మార్చ్ 31 వరకు హెచ్‌ఎండీఏ ఖాతాలో 275 కోట్లు ఉంటే... జూన్ నెలాఖరు వరకు 10వేల కోట్లు డిపాజిట్ అయ్యాయికనీసం 40 నుంచి 80 వేల కోట్లు ఉండాల్సిన భూముల విలువ 12 వేల కోట్లు మాత్రమే చూపారనీ చెప్పారు ముంబయికి చెందిన బీకన్ ట్రస్ట్ ను మధ్యవర్తిగా పెట్టి రుణం తీసుకొచ్చారనీ జవహర్ నగర్ లో తాకట్టు పెట్టిన భూమిని 2008లో జెన్ పాక్ట్ సంస్థకు కేటాయించారు... ఇవాళ ఆ భూమిలో కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రా కంటెయినర్లు పెడుతున్నారనీ ఓ వైపు తాకట్టు పెట్టిన భూమిలోనే కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రా మనుషులు కంటెయినర్లు ఎలా పెడతారు?మేం వ్యక్తిగత ఆస్తుల గురించి మాట్లాడడం లేదు... తెలంగాణ సంపద గురించి మాట్లాడుతున్నాం అని



రెడ్డి ఇక్కడ ఏం చేస్తున్నారు... అక్రమ దందాలు, అరెస్టులు తప్ప ఇంకేమీ లేదనీ మండిపడ్డారు ప్రశ్నలు అడిగితే దుర్మార్గంగా దాడి ఎలా చేస్తారు?దోపిడీ, అవినీతి గురించి ఎన్ని సార్లు, ఎంత మంది అడిగినా సమాధానం ఎందుకు చెప్పడం లేదం? సమాధానం చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు... బెదిరింపులకు పాల్పడుతున్నారు, అక్రమ కేసులు పెడుతున్నారనీ వెల్లడించారు మొన్నటి ఎపిసోడ్ లో రేవంత్ కుటుంబసభ్యులు 52 వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడ బెట్టుకున్నారని ఆధారాలతో చెప్పాం అని తెలిపారు ఈ రోజు కే ఎల్ ఎస్ ఆర్ ఎపిసోడ్ లో ఆ ఆస్తులు మరింత పెరిగాయ్ పేర్కొన్నారు కేటీఆర్ జుట్టుకు ఏదో చేసుకున్నారని కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ విడ్డూరంగా మాట్లాడుతున్నారు, కే టీ ఆర్ వెంట్రుకలు లెక్కబెట్టడానికా పెద్దపల్లి ప్రజలు ఆయనకు ఓట్లు వేసింది ? అని 817 ఎకరాలు గుట్టు చప్పుడు కాకుండా ఎలా తాకట్టు పెడతారు... ఆ భూముల విలువను ఎలా తగ్గించారు?తాకట్టు పెట్టిన భూముల్లో కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రా కంటెయినర్లు ఎలా పెడతారు?ఆ భూములతో కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాకు ఏం సంబంధం?రేవంత్ రెడ్డి జెన్ ఫాక్ట్ నుంచి కే ఎల్ ఎస్ ఆర్ కు భూములు బదిలీ చేశారా ?రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఖండిస్తున్న రేవంత్ అనుముల ఫామిలీ అనకొండ ఫామిలీ గా మారిందనీ మండిపడ్డారు కే టీ ఆర్ ,హరీష్ రావు లు ఓటమి ఎరుగని నేతలు .తమపై వస్తున్న ఆరోపణలకు వాళ్ళే వివరణ ఇస్తున్నప్పుడు ఏ స్థాయి లేని రేవంత్ కుటుంబ సభ్యులు ఎందుకు మాట్లాడటం లేదనీ విమర్శించారు నా ఆరోపణలకు సమాధానం లేకే కొందరు భౌతిక దాడులు చేస్తామంటున్నారు ..వాళ్ళది క్రిమినల్ మనస్తత్వం ..ఏమైనా చేయొచ్చు అయినా తెలంగాణ సంపద కాపాడటానికి ఎంతకైనా తెగిస్తాం అని పేర్కొన్నారు

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ

**హైదరాబాద్ అక్టోబర్ 9**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన చేస్తూ
బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పూల పరిమళం, మహిళల ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.
తెలంగాణ నేలపై వికసించే వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి, ఆడపడుచులు సామూహికంగా ఆడుతూ పాడుతూ జరుపుకునే ఈ పండుగ మన ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబమన్నారు.
బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా సంతోషాన్ని, సౌభాగ్యాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని, తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు వెల్లివిరియాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.
మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ వాటి వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ప్రతి ఒక్కరూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ ఆడపడుచులందరికీ, రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.
బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ అన్నారు

## ప్రవాసి ప్రజావాణిని సందర్శించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం



**హైదరాబాద్ అక్టోబర్ 9**

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం ప్రవాసి ప్రజావాణిని శుక్రవారం సందర్శించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ ఉక్రెయిన్ యుద్ధంలో 39 రోజుల క్రితం సెప్టెంబర్ 1న మృతి చెందగా... మృతదేహం తరలింపు కోసం, రూ. 6 లక్షలు చెల్లించాలని ఉక్రెయిన్ ఎంబసీ సూచించిన నేపథ్యంలో సహాయం కోసం మృతుని భార్య భార్గవి, తల్లి గంగు, గ్రామ సర్పంచ్ బత్తుల గంగాధర్ తో కలిసి శుక్రవారం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించారు. సీఎంఓ అధికారులతో మాట్లాడి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్, ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, తదితరులు పాల్గొన్నారు.
సీఎం ప్రజావాణిలో 127 దరఖాస్తులు
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 260వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 16 గ్రూపులు, 591 మంది ద్వారా 127 దరఖాస్తులు అందాయి.
రెవెన్యూ శాఖకు 47, విద్యుత్ శాఖకు 15, హోం శాఖకు 14, ఇతర శాఖలకు 51 దరఖాస్తులు అందాయి.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్ విధానం కొనసాగింపు, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సమగ్ర ఎలివేటెడ్ కారిడార్

**గతంలో ప్రతిపాదించిన వేర్వేరు అండర్‌పాస్‌లు, గ్రేడ్ సెపరేటర్ల ప్రతిపాదనల ఉపసంహరణ**
**రూ.1,090 కోట్లతో రెండు ప్యాకేజీలుగా స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణం**
**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ అక్టోబర్ 9**
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్ సంతోష్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పునాది తవ్వకాలు, జంక్షన్ల అభివృద్ధి పనులను సమీక్షించారు.
కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్‌వే ట్రాఫిక్ విధానం విజయవంతమైన నేపథ్యంలో గతంలో ప్రతిపాదించిన వేర్వేరు అండర్‌పాస్‌లు, గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణ ప్రతిపాదనలను పునఃసమీక్షించి ఉపసంహరించినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం అమలులో ఉన్న వన్‌వే ట్రాఫిక్ విధానం కొనసాగుతుందని తెలిపారు.
ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి కేబీఆర్ పార్క్ ప్రవేశ ద్వారం వరకు అధికంగా ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని సమగ్ర, దీర్ఘకాలిక పరిష్కారంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వరకు నిరంతర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ తుది రూపం ఇచ్చింది. గతంలో ప్రతిపాదించిన విడివిడి గ్రేడ్ సెపరేటర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో సమగ్ర ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు.
రూ. 1,090 కోట్లతో రెండు ప్యాకేజీలుగా నిర్మాణం
ఈ ప్రాజెక్టును ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో రెండు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు ఆధునిక స్టీల్ నిర్మాణ సాంకేతికతను వినియోగించనున్నారు.
ప్యాకేజీ-1: జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముగ్ధా జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవే నిర్మాణం. అంచనా మంజూరైన వ్యయం రూ. 580 కోట్లు.
ప్యాకేజీ-2: ముగ్ధా జంక్షన్ నుంచి ముఫఖం జా కాలేజీ వరకు స్టీల్ ఫ్లైఓవే నిర్మాణంతో పాటు, బంజారాహిల్స్ రోడ్ నంబర్-1కు అనుసంధానంగా ప్రత్యేక ర్యాంపు నిర్మాణం. అంచనా మంజూరైన వ్యయం రూ. 510 కోట్లు.
ఈ రెండు ప్యాకేజీలకు కలిపి మొత్తం మంజూరైన ప్రాజెక్టు వ్యయం రూ. 1,090 కోట్లు.
ఐదు ప్రధాన జంక్షన్లలో సిగ్నల్ రహిత రాకపోకలు
4.3 కిలోమీటర్ల పొడవుతో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. ఈ కారిడార్ ద్వారా ఐదు ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లలో సిగ్నల్ రహిత రాకపోకలకు వీలు కలగడంతో పాటు అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలను నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది.
ఆధునిక మాడ్యులర్ స్టీల్ నిర్మాణ సాంకేతికతతో పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నిర్మాణ సమయంలో వాహనదారులకు కలిగే ఇబ్బందులను తగ్గించవచ్చు. కేబీఆర్ పార్క్ పరిసర పర్యావరణ సున్నిత ప్రాంతంలోకి విస్తరించకుండా ఎలివేటెడ్ కారిడార్‌ను రూపొందించడం ద్వారా ప్రస్తుతం ఉన్న పచ్చదనంపై ప్రభావాన్ని కనిష్ఠ స్థాయిలో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు.
ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ రద్దీ తగ్గడం, ప్రయాణ సమయం ఆదా కావడం, వాహనాల బారులు తగ్గడం, ట్రాఫిక్‌లో వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోవడం వల్ల జరిగే ఇంధన వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.
సమగ్ర ప్రణాళికతో ప్రజాధనం ఆదా
గతంలో ప్రతిపాదించిన పలు అండర్‌పాస్‌లు, గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణంతో పోలిస్తే, సమగ్ర ఎలివేటెడ్ కారిడార్ ద్వారా భూసేకరణ అవసరాన్ని, భూమిపై విస్తృత స్థాయిలో చేపట్టాల్సిన నిర్మాణ మార్పులను తగ్గించవచ్చని అధికారులు వివరించారు.
కొత్త ప్రణాళిక ద్వారా అధిక విలువ కలిగిన ప్రైవేటు భూముల సేకరణ అవసరం గణనీయంగా తగ్గడం వల్ల సుమారు రూ. 800 కోట్ల భూసేకరణ వ్యయం ఆదా అవుతుందని అంచనా వేశారు. గతంలో ప్రతిపాదించిన బహుళ అండర్‌పాస్‌లు, గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణ ప్రణాళికతో పోలిస్తే నిర్మాణ వ్యయంలో మరో రూ. 400 కోట్ల ఆదా అవుతుందని అంచనా.
దీంతో మొత్తం రూ. 1,200 కోట్ల మేర ప్రజాధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అదే సమయంలో అధిక వాహన రద్దీని సమర్థంగా నిర్వహించేందుకు నిరంతర ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి రానుంది.
కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, నిర్మాణ పనుల పురోగతి, ప్రాజెక్టు అలైన్‌మెంట్, పచ్చదనానికి కనిష్ఠ ప్రభావం కలిగించే చర్యలను ఈ సందర్భంగా సమీక్షించారు.
---------------------------------------




## నాపై ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఏడేళ్లు: విజయ్

"నా కలలు.. నా శ్రమ వాళ్లకి అనవసరం అనిపిస్తే నేను ఆగాలా? నా నిజాయతీ వాళ్లకి అహంకారంలా అనిపిస్తే నేను నటించాలా? నా మీద నాకున్న నమ్మకం వాళ్లకు బలుపుగా అనిపిస్తే నేనెందుకు తగ్గాలి?" అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్న వారికి చురకలు అంటించారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. ఇప్పుడాయన.. రష్మిక జంటగా నటించిన సినిమా 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమా ఈ నెల 16న విడుదల కానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు.అనంతరం విజయ్ మాట్లాడుతూ.. తనపైనా.. తన సినిమాలపైనా కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నట్లు తెలియజేశారు. "నాపై.. నా చిత్రాలపై జరుగుతున్న దాన్ని విద్వేషం అనలేం. పనిగట్టుకుని కొన్ని గ్రూప్‌లు పోస్ట్‌లు పెడుతున్నాయి. 'తెలుగు సినిమా 'రణబాలి' కాకుండా మనం 'జైలర్ 2'కి పోదాం' అని ఆ అకౌంట్స్ అన్నింటిలో ఒకేసారి ఒకే రీల్ షేర్ అవుతుంది. అలా అందరూ ఒకే రీల్‌ని షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం. ఇలా ఈ పరిశ్రమలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. గతేడాది దీనిపై స్పష్టత వచ్చింది" అని విజయ్ తెలిపారు. 'రణబాలి' సినిమా గురించి మాట్లాడుతూ.. ఇది తనతో పాటు రష్మిక ఫిల్మోగ్రఫీలో గొప్ప చిత్రంగా మిగిలిపోతుందని నమ్ముతున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ సాంకృత్యాన్, నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం: రజనీకాంత్ టీమ్



సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో, అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న చిత్రం 'ధర్మన్' . ఇటీవల వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రచారం జరిగింది. తాజాగా రజనీ బృందం దీన్ని ఖండించింది. ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేస్తూ.. చిత్రీకరణ సజావుగా సాగుతోందని తెలిపింది. ఈ మేరకు రజనీకాంత్ మేనేజర్ 'ఎక్స్' వేదికగా వివరణ ఇచ్చారు. "నేను స్వయంగా సినిమా చిత్రీకరణను గమనించాను. రజనీకాంత్ సంతోషంగా, ఉత్సాహంగా పనిచేస్తున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముత్తు చురుకైన పనితీరుతో షూటింగ్ వేగంగా సాగుతోంది. రజనీ, దర్శకుడి మధ్య మనస్పర్థలు ఉన్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదు. మైసూరులో జరుగుతున్న చిత్రీకరణ సమయంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయని ఎక్స్ వేదికగా ఓ పోస్టు ప్రచారంలోకి వచ్చింది. చిత్ర బృందానికి చెందిన ఎవరూ ఈ ఆరోపణలను ధ్రువీకరించలేదు. అయినప్పటికీ, తొలగించే లోపు ఆ పోస్టు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది" అని ఆయన రాసుకొచ్చారు. దర్శకుల మార్పులతో ఇప్పటికే చర్చనీయాంశమైన 'ధర్మన్' సినిమా చుట్టూ తాజాగా విభేదాల ప్రచారం మొదలైంది. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలు లేకపోవడం, చిత్రబృందం నుంచి ఎలాంటి ధ్రువీకరణ రాకపోవడం గమనార్హం. రజనీకాంత్ మేనేజర్ ఇచ్చిన వివరణతో ఈ ప్రచారానికి తెరపడినట్లయింది. ఇక, ఈ సినిమాలో రజనీకాంత్ హీరోగా నటిస్తుండగా, కమల్‌హాసన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా బ్యానర్లు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌లో విడుదలైన రజనీ ఫస్ట్ లుక్ పోస్టర్ అంచనాలు పెంచింది. ఇందులో రజనీ వైద్యుడిగా కనిపిస్తున్నారు. సిమ్రాన్, రాశీఖన్నా , యోగిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'ఇరుముడి' తరువాత రవితేజ సినిమా ఇదే..

'ఇరుముడి'తో ఘన విజయాన్ని అందుకున్నారు రవితేజ . శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రం రవితేజ కెరీర్‌కు ఓ కొత్త ఊపునిచ్చింది. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన 78వ సినిమాను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ తన తదుపరి చిత్రం చేయబోతున్నట్లు కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్ని నిజం చేస్తూ నిర్మాణ సంస్థ బ్రిడ్స్ ప్రొడక్షన్స్ 'ఎక్స్'లో అధికారిక ప్రకటన చేసింది.'ఆర్‌టీ 78' చిత్రానికి వివేక్ ఆత్రేయ దర్శకుడిగా వ్యవహరించబోతున్నట్లు స్పష్టం చేసింది. లక్ష్మణ్, శ్రీనిరావు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమా టైటిల్‌ను అక్టోబరు 11న ప్రకటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'అంటే సుందరానికి', 'సరిపోదా శనివారం' లాంటి చిత్రాలతో ఆకట్టుకున్న వివేక్ ఆత్రేయతో కలిసి రవితేజ తొలిసారి పనిచేయబోతుండటంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. ఇంతకీ ఈ సినిమాలో కథానాయికతో పాటు ఇతర కీలక పాత్రల్లో ఎవరు నటించబోతున్నారన్న వివరాలు తెలియాల్సి ఉంది.




## గంగూలీ బయోపిక్ పోస్టర్‌పై విమర్శలు.. స్పందించిన హీరో



భారత మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోన్న చిత్రం 'దాదా' . బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు ప్రధానపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌పై వచ్చిన విమర్శలపై రాజ్‌కుమార్ స్పందించారు.గంగూలీ పుట్టినరోజు సందర్భంగా 'దాదా' చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. దీనిపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఏఐతో రూపొందించినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఈ విమర్శలపై రాజ్‌కుమార్ స్పందిస్తూ.. "ఆ పోస్టర్‌ను రూపొందించిన వాళ్లు తమ తప్పు నుంచి పాఠం నేర్చుకున్నారు. తొందరపడకూడదని వారికి అర్థమైంది. సమయం తీసుకుంటేనే మంచి అవుట్‌పుట్ వస్తుందని తెలుసుకున్నారు. అదే సమయంలో దాదాకు అభిమానుల్లో ఎంతటి క్రేజ్ ఉందో కూడా వారికి బాగా అర్థమైంది" అని రాజ్‌కుమార్ అన్నారు.

## ఒక్కోసారి అలాంటి సందర్భాలూ ఎదురవుతాయి: కత్రినా కైఫ్

ఇటీవల నటి కత్రినా కైఫ్ వరుసగా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ప్రసవానంతరం తన శరీరాకృతిలో మార్పులపై వచ్చిన విమర్శలపై తాజాగా పరోక్షంగా స్పందించారు. తన బ్యూటీ బ్రాండ్ (కే బ్యూటీ) యూకేలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా లండన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు."సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు.. మన ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రభావితం చేయకుండా జాగ్రత్తపడాలి. అక్కడ ఎన్నో రకాల అభిప్రాయాలు ఉంటాయి. వాటన్నింటికీ అనుగుణంగా నడుచుకోవాలని ప్రయత్నిస్తే.. మనం ఏ విషయంలోనూ సరైన నిర్ణయాలు తీసుకోలేం. ప్రపంచం మనల్ని ప్రశంసించే సందర్భాలు ఉంటాయి. అలాగే, ఒక్కోసారి మనల్ని మనం ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగాల్సిన సందర్భాలూ ఎదురవుతాయి. అలాంటప్పుడు మనకు మనమే అభిమానిగా మారాలి" అని కత్రినా వివరించారు.అంబానీ ఇంట జరిగిన వినాయక చవితి వేడుకలకు భర్త విక్కీ కౌశల్‌తో కలిసి కత్రినా హాజరయ్యారు. ఆ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రసవానంతరం ఆమె చాలా బరువు పెరిగారంటూ కొందరు ట్రోల్ చేయగా.. సెలబ్రిటీలు ఖండించి కత్రినాకు మద్దతుగా నిలిచారు.



## కనీసం క్షమాపణ అడగలేదు.. నేను మాత్రం మన్నించాలా?: నానా పటేకర్‌పై తనుశ్రీ దత్తా



బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్‌పై నటి తనుశ్రీ దత్తా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన జీవితాన్ని నరకప్రాయంగా మార్చాడని అన్నారు. ఆయన మరణం తరువాత ఆన్‌లైన్‌లో తనపై నెగెటివిటీ పెరిగిపోయిందని పేర్కొన్నారు. నానా తనను లైంగికంగా వేధించిన విషయాన్ని బయటపెట్టినప్పటి నుంచి తన జీవితం నరకప్రాయంగా మారిపోయిందన్నారు. 2018 నాటి 'మీ టూ' ఉద్యమంలో భాగంగా నానా పటేకర్‌పై తనుశ్రీ లైంగిక వేధింపుల కేసు పెట్టిన సంగతి తెలిసిందే. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో, నానా తన పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తనుశ్రీ ఆరోపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ వ్యవహారంలో తగిన ఆధారాలు లేవన్న కారణాలతో ఆ కేసులో నానాకు క్లీన్‌చిట్ లభించింది. కాగా నానా మరణం నేపథ్యంలో, మరోసారి తనుశ్రీ ఆరోపణల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తనుశ్రీ ఇన్‌స్టాలో ఓ వీడియో విడుదల చేశారు. అందులో తన జీవితంలో ఎదుర్కొంటున్న పరిణామాలను ఆమె వివరించారు."మీ టూ' ఉద్యమం తరువాత నా పరిస్థితి ఎలా ఉందన్నది ఎవ్వరికీ తెలియదు. అప్పటివరకూ వారంలో ఐదు రోజులు పనిచేస్తూ, ప్రపంచమంతా నిర్భయంగా తిరిగేస్తున్న అమ్మాయిని నేను. నాకెక్కడా భద్రతాపరమైన సమస్యలు ఎదురుకాలేదు. కానీ 'మీ టూ' తరువాత నేనెలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నానో, బహిరంగంగా చెప్పడం నావల్ల కాదు. అది వింటే కన్నీళ్లతో మీ ముఖం తడిచిపోతుంది. 2018 నుంచి ప్రతిరోజూ నరకాన్ని అనుభవించాను. 2024లో నా కారు బ్రేకులు ఫెయిల్ అయ్యేలా చేశారు. ఎక్కడికి వెళ్లినా రౌడీలు వెంబడించేవారు" అని తనుశ్రీ వెల్లడించారు.నానా పటేకర్ మరణం తరువాత సామాజిక మాధ్యమాల్లో తన మీద చేస్తున్న విద్వేషపూరిత వ్యాఖ్యల గురించి కూడా ఆమె స్పందించారు. "కొందరు మనుషులు ఇంత మూర్ఖంగా ఉంటారని అనుకోలేదు. ఓ వ్యక్తితో ప్రపంచానికి ఉన్న అనుభవాలు వేరుగా ఉండొచ్చు, కానీ ఆ వ్యక్తితో నాకెదురైన అనుభవాలు వేరు. అతడు నన్ను ఒంటరిగా వేధించలేదు, కొందరితోగ్రూపు కట్టి హింసించాడు. ఓ వ్యక్తి మరణించినంత మాత్రాన అతడు జీవితంలో చేసిన నేరాలు, వేధింపులన్నీ మాఫీ అవుతాయా?" అని తనుశ్రీ ప్రశ్నించారు. ఆ వ్యక్తిని మన్నించాలంటూ కొందరు తనకు సలహా ఇస్తున్నారని, అయితే ఆయనెప్పుడూ తనను క్షమాపణ కూడా అడగలేదని తనుశ్రీ పేర్కొన్నారు. "దేవుడు కూడా క్షమించమని అడగనివారని మన్నించడు. కాబట్టి ముందు చేసిన నేరాన్ని అంగీకరించి, క్షమాపణ కోరాలి. ఒకరి జీవితాన్ని నాశనం చేశామన్న విషయాన్ని ఒప్పుకోవాలి. కానీ అదెప్పుడూ జరగలేదు. ఆ వ్యక్తి తన మరణంలోనూ నాకు సమస్యలు తెచ్చిపెట్టారు. అందుకే ఆయన మరణించినప్పుడు 'ఈవిల్ డెడ్' అని అభివర్ణించాను. నాకెదురైన వాస్తవిక పరిస్థితుల నుంచే అలా మాట్లాడాను" అని తనుశ్రీ చెప్పారు.

త్రినేత్ర తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆరోగ్యం
తెలుగు దిన పత్రిక

శనివారం అక్టోబర్ 10, 2026

www.trinetnews.com

# భవిష్యత్ అవసరాలకు తగినట్లు ప్రజా రవాణా...

**ఆధునిక సాంకేతికతకు పెద్ద పీట వేయాలి**
**కేబీఆర్ చుట్టూ మరింత సజావుగా రాకపోకలు**
**రీసైకిల్డ్ వాటర్ వినియోగంపై పూర్తి స్థాయి అధ్యయనం**
**క్యూర్ పరిధిలో పనుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 9:**
భవిష్యత్ అవసరాలకు తగినట్లు క్యూర్ పరిధిలో ప్రజా రవాణా సదుపాయాలు మెరుగుపర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్యూర్ పరిధిలో ప్రజా రవాణా మెరుగు, వివిధ రహదారుల అనుసంధానత, రీసైకిల్డ్ వాటర్ వినియోగంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో విపరీతమైన రద్దీ ఉన్న ప్రాంతాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్టీ ) సిస్టమ్ ఏర్పాటుకు అవసరమైన అంశాలపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది ప్రజలు రవాణా సాగించే ప్రదేశాలతో పాటు వివిధ కర్మాగారాల్లో పని చేసే కార్మికులు, ఉద్యోగులు రాకపోకలు సాగించే ప్రదేశాల నుంచి మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో అనుసంధానించేలా పీఆర్టీ ఉండేలా డిజైన్ చేయాలని సీఎం సూచించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్టీలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ముఖ్యమైన కాలనీల ఎంపిక, అత్యాధునిక సాంకేతికత, నిర్వహణకు పెద్ద పీట వేయాలన్నారు. క్యూర్ పరిధిలో వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరిగేలా, రహదారుల్లో సజావుగా రాకపోకలు సాగించేలా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేతో రాకపోకలు మరింత సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేకు వివిధ కాలనీలు, రహదారుల నుంచి వచ్చే రహదారులు కలిసే చోటుతో పాటు ఫ్రీ లెఫ్ట్, యూటర్న్ ల విషయంలో తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. యూటిలిటీస్ తరలింపును వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీ చెక్ పోస్టు వైపు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముంబయి వంటి నగరాల్లో ఏడాదిలోపే పనులు పూర్తవుతున్నాయని, అక్కడి వినియోగిస్తున్న సాంకేతికత, పనుల తీరుపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ప్రారంభించిన పనులు ఏడాదిలోపు పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు.
హైదరాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్ మార్గానికి సమాంతరంగా రేడియల్ రోడ్డు నిర్మాణంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శంకర్‌పల్లి-చేవెళ్ల మధ్య ఇప్పుడు ఉన్న రహదారుల విస్తరణతో పాటు నూతన రోడ్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 500 ఎంఎల్‌డీ రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వల్లి, ఆలూరులోని డాటా సెంటర్లు, ఇతర పరిశ్రమలు రీసైకిల్డ్ వాటర్ వినియోగించుకునేందుకు వీలుగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైరైజ్ బిల్డింగుల నిర్మాణం, ల్యాండ్ స్కేప్స్, పార్కుల్లో రీసైకిల్డ్ వాటర్ వాడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. క్యూర్ చట్టం అమలుకు సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు, హైడ్రా, వాటర్ బోర్డు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కార్యాలయాల పనులు వేగవంతం చేయాలని సీఎం సూచించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డోపింగ్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

**క్రీడల్లో పారదర్శకత, నైతిక విలువలు, నిష్పక్షపాత పోటీలు అత్యంత కీలకం --**
**-సాట్జ్ వైస్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి**



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 9:**
తెలంగాణలో క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక సిబ్బందికి యాంటీ డోపింగ్ నిబంధనలపై అవగాహన కల్పించే లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ సహకారంతో శుక్రవారం గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో యాంటీ డోపింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణలో జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026, నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ తదితర ప్రధాన క్రీడా పోటీల నేపథ్యంలో క్రీడా సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ కు చెందిన లీడ్ డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్, యాంటీ డోపింగ్ ఎడ్యుకేటర్ డాక్టర్ నేహా సింగ్ పాల్గొని యాంటీ డోపింగ్ నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత, క్రీడాకారులు పాటించాల్సిన నియమ నిబంధనలు, డోపింగ్ ఉల్లంఘనలకు సంబంధించిన పరిణామాలను వివరించారు.
క్రీడల్లో న్యాయబద్ధమైన పోటీలు, పారదర్శకత, నైతిక విలువలు, క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆమె వివరించారు. క్రీడాకారులు తమ ప్రతిభ, కృషి, క్రమశిక్షణతో విజయాలు సాధించాలని, నిషేధిత పదార్థాల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు రవీందర్, శిరీష, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు రాజ్‌వీర్, రవికుమార్, స్వర్ణలత, సురేష్ కాలేరు తదితరులతో పాటు కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఫిజియోథెరపిస్టులు, ఇతర క్రీడా సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సాట్జ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, తెలంగాణలో క్రీడారంగాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు, క్రీడల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు సాట్జ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన, నిష్పక్షపాత క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.
ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కోచ్‌లు, సాంకేతిక అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, శారీరక విద్యా బోధకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని ఆమె తెలిపారు. రాష్ట్రంలో బలమైన, నైతిక విలువలతో కూడిన క్రీడా సంస్కృతిని నిర్మించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రానున్న ప్రధాన క్రీడా పోటీలను వృత్తిపరమైన ప్రమాణాలతో, పూర్తి పారదర్శకతతో, నిర్దేశిత క్రీడా నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు సాట్జ్ కట్టుబడి ఉందని సంస్థ స్పష్టం చేసింది.

# మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసుల భారీ ఆపరేషన్..

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో 21.499 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరు మహిళల అరెస్ట్..**



**సికింద్రాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 9 :**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు రెండు వేర్వేరు కేసుల్లో భారీగా గంజాయి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని మల్కాజ్గిరి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కార్ పార్కింగ్ ప్రాంతంలో 21 కిలోల 499 గ్రాముల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మహిళలను గోపాలపురం పోలీసులు, ఎస్‌ఓటీ మల్కాజిగిరి బృందం సంయుక్తంగా అరెస్ట్ చేశారు. మరోవైపు, షామీర్‌పేట-కీసర రహదారిపై అక్రమంగా పేలుడు పదార్థాలను తరలించి విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురిని కీసర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
మొదటి కేసులో మహారాష్ట్రలోని ముంబైకి చెందిన లక్ష్మీ శంకర్ నటేకర్ (58), జయ అలీముల్లా సర్దార్ (59) నుంచి రూ.6.30 లక్షల విలువైన గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, రూ.3,500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నానికి చెందిన నాగేశ్ నుంచి గంజాయి తీసుకున్న నిందితులు, దానిని ముంబైకి చెందిన గంగూబాయికి అందజేసేందుకు రైలులో వెళ్లాలని భావించినట్లు విచారణలో వెల్లడైంది. ముంబైకి వెళ్లే రైలు అందుబాటులో లేకపోవడంతో స్టేషన్ కార్ పార్కింగ్ ప్రాంతంలో వేచి ఉండగా పోలీసులు వారిని పట్టుకున్నారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, గంజాయి సరఫరాలో ఇతరుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నారు.
రెండో కేసులో అక్టోబర్ 8న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కీసర పోలీసులు షామీర్‌పేట--కీసర రహదారిపై వీఆర్ఆర్ వెంచర్ సమీపంలో తనిఖీలు నిర్వహించి ముగ్గురిని పట్టుకున్నారు. విచారణలో రీజెనెసిస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి 230 డిటోనేటర్లు, ఆర్‌కేడీ క్రషర్ యూనిట్ నుంచి 28 జిలెటిన్ స్టిక్స్ దొంగిలించినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. క్రషర్ నిర్వాహకులకు అధిక ధరలకు విక్రయించి అక్రమంగా లాభాలు పొందేందుకు పథకం వేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరో నిందితుడు రాజును అక్టోబర్ 9న అరెస్ట్ చేశారు. మొత్తం 230 డిటోనేటర్లు, 28 జిలెటిన్ స్టిక్స్, మూడు మొబైల్ ఫోన్లు, ఏపీ 24 ఏడబ్ల్యూ 7208 నంబరు గల హీరో ప్యాషన్ ప్రో బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల చట్టం, బీఎన్‌ఎస్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు.
మల్కాజిగిరి జోన్ డీసీపీ శ్రీధర్, ఎస్‌ఓటీ డీసీపీ, సంబంధిత ఏసీపీలు, గోపాలపురం పోలీస్ అధికారులు, ఎస్‌ఓటీ బృందాల పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గోపాలపురం కేసులో ఎస్‌ఐ రవి నాయక్, సిబ్బంది పనితీరును మల్కాజిగిరి ఏసీపీ అభినందించారు.

# ఉపాధి సృష్టికర్తలుగా యువత ఎదగాలి

**ఆహార ప్రాసెసింగ్ రంగంలో అపార అవకాశాలు: చిరాగ్ పాస్వాన్**




**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (త్రినెట్ న్యూస్):**
ఆహార ప్రాసెసింగ్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని, యువత ఉద్యోగాల కోసం వెతికేవారిగా మాత్రమే కాకుండా ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ పిలుపునిచ్చారు. కుండ్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ (నిఫ్టెమ్--కే) ఏడో స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 260 మంది విద్యార్థులకు పట్టాలు, ప్రతిభ కనబరిచిన ఎనిమిది మందికి బంగారు పతకాలు అందజేశారు.
ఉద్యోగాల కల్పన, రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, ఆహార వృథా తగ్గింపులో ఈ రంగం కీలక పాత్ర పోషించగలదని మంత్రి అన్నారు. భారత్‌లో విస్తారమైన వ్యవసాయ వనరులు, పంటల వైవిధ్యం, భారీ వినియోగ మార్కెట్ ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకుంటే ప్రపంచ ఆహార అవసరాలను తీర్చే ప్రధాన కేంద్రంగా దేశం ఎదగగలదని పేర్కొన్నారు. ప్రాసెసింగ్ సదుపాయాలు, సాంకేతికతను వ్యవసాయ క్షేత్రాలు, గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయాలని సూచించారు.
విద్యార్థులు సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలతో కొత్త సవాళ్లకు పరిష్కారాలు కనుగొనాలని పాస్వాన్ కోరారు. రంగాన్ని బలోపేతం చేసే నూతన ఆలోచనలు, కార్యక్రమాలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆహార ఉత్పత్తుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. భారతీయ ఉత్పత్తుల నాణ్యత ఆయా సంస్థల ప్రతిష్ఠతోపాటు అంతర్జాతీయ మార్కెట్లలో 'బ్రాండ్ ఇండియా' గౌరవాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు.
ఆహార ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి అవినాశ్ జోషి మాట్లాడుతూ, పోషక విలువల పెంపు, జీవనోపాధి అవకాశాలు, ఆహార వృథా నియంత్రణకు ఈ రంగం తోడ్పడుతుందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడంతోపాటు విస్తృత ప్రయోజనాలు అందించే పరిశోధనలను ప్రోత్సహించాలని సూచించారు.
విద్యార్థులు సంపాదించిన విజ్ఞానం, నైపుణ్యాలు దేశం, సమాజ పురోగతికి ఉపయోగపడాలని నిఫ్టెమ్--కే పాలక మండలి చైర్మన్ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర అన్నారు. సురక్షితమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, సుస్థిర ప్రాసెసింగ్, విలువ జోడింపులో భారత్ ప్రపంచ నాయకత్వం సాధించేలా వినూత్న ఆవిష్కరణలు అవసరమని పేర్కొన్నారు. విద్య, పరిశోధన, మౌలిక వసతులు, పరిశ్రమల భాగస్వామ్యాల్లో సంస్థ గణనీయ పురోగతి సాధించిందని డైరెక్టర్ డాక్టర్ హరిందర్ సింగ్ ఒబెరాయ్ తెలిపారు.

# ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఉద్గారాల నియంత్రణకు చర్యలు

**25 డీజిల్ జనరేటర్లకు ప్రత్యేక పరికరాలు అమర్చనున్న ఎన్‌హెచ్‌ఏఐ**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (త్రినెట్ న్యూస్):**
ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై వినియోగిస్తున్న 25 డీజిల్ జనరేటర్లకు రెట్రోఫిట్ ఎమిషన్ కంట్రోల్ డివైజ్‌లు (ఆర్ఈసీడీలు) అమర్చాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయించింది. బసాయ్ నుంచి ఖేర్కీ దౌలా వద్ద ఢిల్లీ--గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వే క్లోవర్‌లీఫ్ కూడలి వరకు ఉన్న 8.7 కిలోమీటర్ల ప్యాకేజీ--4 పరిధిలో ఈ చర్యలు చేపట్టనుంది.
వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) ఆదేశాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. శీతాకాలంలో ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లో కాలుష్యం తీవ్రత పెరిగే నేపథ్యంలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కింద డీజిల్ జనరేటర్ల వినియోగం, ఉద్గారాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.
ఎక్స్‌ప్రెస్‌వే విద్యుద్దీపాలు, ఇతర అనుబంధ కార్యకలాపాలకు ఉపయోగించే జనరేటర్లకు ఈ పరికరాలను అమర్చనున్నారు. వాటి ఏర్పాటు, పరీక్షలు, ప్రారంభంతోపాటు సమగ్ర నిర్వహణ సేవలను కూడా చేపట్టనున్నారు. ప్రతి జనరేటర్ వద్ద అమర్చిన పరికరాల జీపీఎస్ వివరాలతో కూడిన ఫొటోలను ధ్రువీకరణ, నిబంధనల అమలు పరిశీలన కోసం భద్రపరచాలని ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించింది.
జాతీయ రహదారుల నిర్మాణం, నిర్వహణలో పర్యావరణ పరిరక్షణను భాగం చేయాలన్న లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నారు. అత్యవసర రహదారి కార్యకలాపాలకు వినియోగించే జనరేటర్లు వాయు నాణ్యత నిబంధనలకు అనుగుణంగా పనిచేసేలా ఈ ఉద్గార నియంత్రణ వ్యవస్థలు తోడ్పడనున్నాయి.

# పల్లవి కిడ్జ్ తార్నాక బ్రాంచ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**తార్నాక, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 9 :**





తార్నాకలోని పల్లవి కిడ్జ్ బ్రాంచ్ లో బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ పరోమిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను సందడిగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ తెలంగాణ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలపై అవగాహన కల్పించారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపాయి. పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# రేపటి నుంచి 'ప్రజల బతుకమ్మ--2026' సంబరాలు

**రవీంద్రభారతిలో ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం**
**అక్టోబరు 18న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ**

**హైదరాబాద్, అక్టోబరు 9 (త్రినెట్ న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'ప్రజల బతుకమ్మ--2026' వేడుకలు అక్టోబరు 10 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. రవీంద్రభారతిలో అక్టోబరు 10న సాయంత్రం 5 గంటలకు ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం కానున్నాయి.
అక్టోబరు 11 నుంచి 17 వరకు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రవీంద్రభారతిలో బతుకమ్మ సంబరాలు జరగనున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేడుకలకు భాషా సాంస్కృతిక శాఖ ఆహ్వానం పలికింది.




అక్టోబరు 18న సాయంత్రం 5 గంటలకు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. అమరవీరుల స్మారకం నుంచి ట్యాంక్‌బండ్ వరకు వేయి బతుకమ్మలతో వేడుకలు, కళారూపాల ప్రదర్శన, అనంతరం బతుకమ్మల నిమజ్జనం జరగనున్నాయి.
ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆహ్వాన పత్రం విడుదల చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# 6జీ అభివృద్ధికి బలపడిన అంతర్జాతీయ భాగస్వామ్యాలు

**భారత్ 6జీ సదస్సులో ఐదు అవగాహన ఒప్పందాలు**
**అందుబాటు ధర, విస్తృత సేవలే లక్ష్యం కావాలి: పెమ్మసాని**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (ట్రైనెట్ న్యూస్):**
భవిష్యత్ 6జీ టెలికాం సాంకేతికత అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేస్తూ మూడో అంతర్జాతీయ భారత్ 6జీ సింపోజియం--2026 ముగిసింది. ఇండియా మొబైల్ కాంగ్రెస్--2026తోపాటు న్యూ ఢిల్లీలోని ద్వారకా యశోభూమిలో భారత్ 6జీ అలయన్స్ నిర్వహించిన ఈ సదస్సులో ప్రపంచ టెలికాం సంస్థలు, విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధకులు పాల్గొన్నారు.
ముగింపు సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మార్కెట్లలో ఒకటిగా ఉన్న భారత్ కీలక టెలికాం సాంకేతిక దేశంగా ఎదుగుతోందన్నారు. స్వావలంబన, అంతర్జాతీయ సహకారం పరస్పరం బలపరుచుకుంటాయని పేర్కొన్నారు. దేశీయ సామర్థ్యాలు పెరిగినకొద్దీ ప్రపంచానికి మరింత బలమైన భాగస్వామిగా భారత్ నిలుస్తుందని తెలిపారు. సదస్సులో 30 మందికిపైగా అంతర్జాతీయ నిపుణులతో సహా 75 మందికిపైగా వక్తలు పాల్గొనడాన్ని అభినందించారు.
ప్రస్తుత డిజిటల్ అంతరాలను తగ్గిస్తున్న సమయంలో 6జీ మరో కొత్త అంతరానికి దారితీయకూడదని మంత్రి స్పష్టం చేశారు. అందుబాటు ధరలు, సులభంగా సేవలు పొందే అవకాశం, విస్తృత నెట్‌వర్క్ కవరేజీని ప్రారంభ



రూపకల్పనలోనే చేర్చాలన్నారు. భూతల, ఉపగ్రహ నెట్‌వర్క్‌ల అనుసంధానంతో మారుమూల గ్రామాలు, దీవులు, సముద్ర ప్రాంతాలకు కూడా సేవలను విస్తరించవచ్చని వివరించారు. ఈ సాంకేతికతలను భారీ స్థాయిలో పరీక్షించి, అనుభవాలను ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.
సదస్సులో 5జీ అడ్వాన్స్‌డ్ నుంచి 6జీకి మార్పు, అంతర్జాతీయ ప్రమాణాలు, స్పెక్ట్రం, ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సు--2027, ప్రయోగాత్మక నెట్‌వర్క్‌లు, కృత్రిమ మేధ ఆధారిత సుస్థిర నెట్‌వర్క్‌లు, స్టార్టప్‌లు, పారిశ్రామిక వినియోగాలపై చర్చలు జరిగాయి. భవిష్యత్ నెట్‌వర్క్‌లలో భద్రత, సుస్థిరత, అందరికీ అందుబాటు కల్పించేందుకు సమన్వయ పరిశోధనలు, ఉమ్మడి ప్రమాణాలు, విస్తృత పరీక్షలు అవసరమని నిపుణులు పేర్కొన్నారు.
అంతర్జాతీయ సహకారం, ఉమ్మడి పరిశోధనలు, సాంకేతిక పరీక్షలు, విజ్ఞాన మార్పిడికి వీలుగా జీఎస్ఎంఏ, వన్6జీ, జీటీఐ అలయన్స్, తైవాన్‌కు చెందిన 6జీ ఇన్నోవేషన్ ఫోరం, వాయిస్ సంస్థలతో ఐదు కొత్త అవగాహన ఒప్పందాలను భారత్ 6జీ అలయన్స్ పరస్పరం మార్పిడి చేసుకుంది. 6జీ ఉమ్మడి సూత్రాల పురోగతి నివేదికతోపాటు పది శ్వేతపత్రాలు, నివేదికలను విడుదల చేసింది.

అక్టోబరు 27 నుంచి ఎస్టిక్--2026
ముగింపు సమావేశంలో టెలికమ్యూనికేషన్ల విభాగం ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఎస్టిక్)--2026 వివరాలను వెల్లడించింది. అక్టోబరు 27 నుంచి 29 వరకు న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సదస్సు జరగనుంది. ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం మార్గదర్శకత్వంలో, 12 శాఖలు, మంత్రిత్వ శాఖల సహకారంతో సీఎస్ఐఆర్ నిర్వహించనుంది. తొమ్మిది అంశాలపై సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు, స్టార్టప్‌ల ప్రజెంటేషన్లు, వ్యాపార--ప్రభుత్వ అనుసంధాన సమావేశాలు ఇందులో ఉంటాయి.
అక్టోబరు 28న టెలికమ్యూనికేషన్ల విభాగం ఆధ్వర్యంలో 'ఇంటెలిజెంట్ నెట్‌వర్క్‌లు--క్వాంటం కమ్యూనికేషన్'పై ప్రత్యేక సమావేశం జరగనుంది. భవిష్యత్ డిజిటల్ మౌలిక వసతులు, సురక్షిత సమాచార వ్యవస్థలపై నిపుణులు చర్చించనున్నారు. సీ--డాట్ సీఈఓ డాక్టర్ రాజ్‌కుమార్ ఉపాధ్యాయ సమన్వయంతో జరిగే చర్చలో ఐఐటీ కాన్పూర్, ఐఐటీ ఢిల్లీ, హెచ్ఎఫ్‌సీఎల్, రిలయన్స్ జియో, భారత్ 6జీ అలయన్స్ ప్రతినిధులు పాల్గొననున్నారు.

# పార్సిల్ సేవల విస్తరణకు తపాలా శాఖ--బ్లూ డార్ట్ ఒప్పందం



**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (ట్రైనెట్ న్యూస్):**
దేశవ్యాప్తంగా పార్సిల్ సేవలను బలోపేతం చేసేందుకు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ పరిధిలోని తపాలా శాఖ, బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇండియా పోస్ట్ పార్సిల్ సేవలకు సంబంధించిన ఈ ఒప్పందంపై శుక్రవారం న్యూ ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారుల సమక్షంలో సంతకాలు జరిగాయి.
తపాలా శాఖకు ఉన్న విస్తృత సేవా వ్యవస్థ, విశ్వసనీయ డెలివరీ నెట్‌వర్క్‌కు బ్లూ డార్ట్ లాజిస్టిక్స్ సామర్థ్యాలను అనుసంధానించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. తద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన, నమ్మకమైన పార్సిల్ డెలివరీ సేవలను అందించేందుకు ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

# ఐఎంసీలో భారత డిజిటల్ ఆవిష్కరణల ప్రదర్శన

**మెయిటీ పెవిలియన్‌లో ఏఐ, సెమీకండక్టర్లు, స్టార్టప్‌లకు ప్రాధాన్యం**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (ట్రైనెట్ న్యూస్):**
భారత డిజిటల్ సేవలు, ఆధునిక సాంకేతిక సామర్థ్యాలను పరిచయం చేస్తూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)--2026లో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (మెయిటీ) ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసింది. డిజిటల్ ప్రజా మౌలిక వసతులు, కృత్రిమ మేధ, భాషా సాంకేతికత, వ్యక్తిగత సమాచార రక్షణ, సెమీకండక్టర్లు, స్టార్టప్‌ల ఆవిష్కరణలను ఇందులో ప్రదర్శిస్తోంది.
న్యూ ఢిల్లీలోని యశోభూమిలో అక్టోబరు 7న ప్రారంభమైన పదో ఐఎంసీని ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబరు 8న లాంఛనంగా ప్రారంభించారు. 'స్కేల్ విథౌట్ బౌండరీస్' ఇతివృత్తంతో అక్టోబరు 10 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో దేశవిదేశాల సాంకేతిక సంస్థలు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, పారిశ్రామిక ప్రముఖులు పాల్గొంటున్నారు.
మెయిటీ పెవిలియన్‌లో ఆధార్, డిజిలాకర్, ఉమంగ్, ఎంటిటీ లాకర్ వంటి వేదికల ద్వారా పౌరులు, సంస్థలకు గుర్తింపు ధ్రువీకరణ, పత్రాల నిర్వహణ, ప్రభుత్వ సేవలు సులభంగా అందుతున్న తీరును వివరిస్తున్నారు. ఏపీఐ సేతు విభాగంలో



వివిధ డిజిటల్ వ్యవస్థల అనుసంధానం, సమాచార మార్పిడిని పరిచయం చేస్తున్నారు. యూఎక్స్4జీ బృందం పౌరుల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సేవల రూపకల్పన, వినియోగ అనుభవాన్ని మెరుగుపరిచే విధానాలను ప్రదర్శిస్తోంది.

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) విభాగంలో వ్యక్తిగత సమాచారాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం, రక్షించడం ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నారు. డిజిటల్ ఇండియా 'భాషిణి' ద్వారా కృత్రిమ మేధ, భాషా సాంకేతికతల సహాయంతో భారతీయ భాషల్లో డిజిటల్ సమాచారం, సేవలను అందించే విధానాలను ప్రదర్శిస్తున్నారు. మైగవ్ ఇండియా విభాగంలో దేశవ్యాప్తంగా ప్రజల కథలు, స్థానిక కార్యక్రమాలను ప్రతిబింబించే 'మన్ కీ బాత్' వీడియోలను ఏర్పాటు చేశారు.
సీ--డాక్ తన 'దర్పణ్ ఎస్3'ను ప్రదర్శిస్తుండగా, నిక్సీ, సమీర్, ఇండియా సెమీకండక్టర్ మిషన్ సంస్థలు ఇంటర్నెట్ మౌలిక వసతులు, అనువర్తిత పరిశోధన, అధునాతన సాంకేతిక రంగాల్లో సామర్థ్యాలను పరిచయం చేస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) ఆధ్వర్యంలో ప్రోత్సాహం పొందిన 14 స్టార్టప్‌లు తమ ఉత్పత్తులు, పరిష్కారాలను సందర్శకులు, పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులకు ప్రదర్శిస్తున్నాయి.
ప్రత్యేక 'ఎక్స్‌పీరియన్స్ జోన్'లో సందర్శకులు తమ సొంత ఏఐ అవతార్‌ను రూపొందించుకునే అవకాశం కల్పించారు. వర్చువల్ రియాలిటీ ఆధారిత క్రికెట్ అనుభవాన్ని కూడా అందిస్తున్నారు. విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులు, పరిశోధకులు ఈ పెవిలియన్‌ను సందర్శించి ఆవిష్కర్తలతో నేరుగా మాట్లాడటంతోపాటు ఆధునిక సాంకేతికతలను అనుభవించవచ్చు.

# పెండింగ్ పరిష్కారం.. పరిశుభ్రతకు ప్రాధాన్యం

**ప్రత్యేక ప్రచారం 6.0లో దివ్యాంగుల సాధికారత శాఖ చర్యలు**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (ట్రైనెట్ న్యూస్):**
పెండింగ్ అంశాల పరిష్కారం, రికార్డుల నిర్వహణ మెరుగుదల, కార్యాలయ స్థలాన్ని వినియోగంలోకి తేవడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాల బాధ్యతాయుత తొలగింపుపై దివ్యాంగుల సాధికారత శాఖ (డీఈపీడబ్ల్యూడీ) దృష్టి సారించింది. అక్టోబరు 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచారం 6.0 కింద ఈ చర్యలను ముమ్మరం చేసింది.
పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ప్రారంభించిన ఈ ప్రచారం పరిశుభ్రతను నిరంతర కార్యాచరణగా మార్చడంతోపాటు సమర్థ పాలనను ప్రోత్సహించడం లక్ష్యంగా సాగుతోంది. ఇందుకోసం దివ్యాంగుల సాధికారత శాఖ నోడల్ అధికారిని నియమించింది. అనుబంధ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థలు కూడా నోడల్ అధికారులను నియమించి పెండింగ్ అంశాలను గుర్తించాలని సూచించింది.
ప్రస్తుత దశలో గుర్తించిన 52 పరిశుభ్రత కార్యక్రమాల్లో ఇప్పటికే 13 పూర్తయ్యాయి. సమీక్షించాల్సిన 928 భౌతిక ఫైళ్లలో 172ను పరిశీలించారు. మరో 32 ఈ--ఫైళ్లను సమీక్షకు సమర్పించారు. లక్ష్యంగా పెట్టుకున్న 202 ప్రజా ఫిర్యాదుల్లో 154, ఫిర్యాదులకు సంబంధించిన 43 అప్పీళ్లలో 20 పరిష్కరించారు.
అలాగే ఎంపీల నుంచి వచ్చిన 55 అంశాల్లో 10, ఎనిమిది పార్లమెంటరీ హామీల్లో మూడు, మంత్రివర్గ ప్రతిపాదనలకు సంబంధించిన రెండు జేఎంసీ అంశాల్లో రెండింటినీ పరిష్కరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆరు అంశాల్లో నాలుగింటిపై చర్యలు పూర్తయ్యాయి. ఈ పురోగతిని ప్రత్యేక ప్రచారం పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు.
గతేడాది అక్టోబరులో ప్రత్యేక ప్రచారం 5.0 కింద శాఖ, దాని సంస్థలు 11,972 భౌతిక ఫైళ్లు, పత్రాలకు సంబంధించిన డిజిటలీకరణ, అనవసర రికార్డుల తొలగింపు చేపట్టాయి. సుమారు 15,588 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని ఖాళీ చేసి, రూ.14.47 లక్షల ఆదాయం సమకూర్చాయి. మొత్తం 64 పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాయి.
తాజా ప్రచారంలో భాగంగా అక్టోబరు 8న స్వామి వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎస్‌వీఎన్ఐఆర్‌టీఏఆర్) అతిథిగృహం, పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. పారిశుద్ధ్యం, బాధ్యతాయుత వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యమిచ్చారు. అనవసర పెండింగ్‌ను తగ్గించి, ప్రజా వనరులను సమర్థంగా వినియోగించేందుకు ఈ ప్రచారం కొనసాగుతోంది.

# క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయాలి

**కరువు ప్రభావిత మండలాలపై ప్రాథమిక నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్స్ కు ఆదేశాలు**
**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్**
అక్టోబర్ 9 : ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసి, కరువు ప్రభావిత మండలాలపై ప్రాథమిక నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.
సోమవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులతో సమావేశం అనంతరం సచివాలయం నుంచి రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులతో వీడియో సమావేశం నిర్వహిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు తెలిపారు. ఈ సమావేశంలో రైతు వేదికల ద్వారా రైతులు పాల్గొంటారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని కలెక్టర్లకు సూచించారు.
వర్షపాతం లోటు కారణంగా పరిస్థితి, వచ్చే ఏడాది మధ్యకాలం వరకు కొనసాగే అవకాశం ఉందని సిఎస్ పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితుల ప్రతికూల ప్రభావాల నుంచి రైతులను కాపాడేందుకు పంటల వైవిధ్యీకరణ, ముందస్తు ప్రణాళికలు అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు.



కరువు మార్గదర్శకాలను అధ్యయనం చేసి, జిల్లాల్లో కరువు ప్రభావిత మండలాలను గుర్తిస్తూ ప్రాథమిక నివేదికలు సమర్పించాలని ప్రభుత్వ ఆయన కలెక్టర్లను ఆదేశించారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు ఉత్పాదకతను పెంచే, దీర్ఘకాలం ఉపయోగపడే ఆస్తుల నిర్మాణానికి ఎదీ+=జీ+ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. కరువు తరహా పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిధుల కొరత ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. కరువు ప్రకటనకు సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే జిల్లాలకు పంపించినట్లు ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కలెక్టర్లకు తెలిపారు. ప్రాథమిక నివేదికలు సమర్పించే సమయంలో వర్షపాతం గణాంకాలు, పంటల సాగు విస్తీర్ణం, నేలలో తేమ పరిస్థితులు, జలవనరులకు సంబంధించిన గణాంకాలు, జలాశయాల్లో నీటి నిల్వల స్థాయులు, వాగులు, ప్రవాహాల పరిస్థితులను సమగ్రంగా అంచనా వేయాలని ఆయన సూచించారు. వీబీజీ రామ్ జీ కింద వేతన ఉపాధి కల్పనపై పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ కలెక్టర్లకు వివరించారు. అధిక సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించే పనులను విస్తృతంగా చేపట్టాలని ఆమె సూచించారు. చెరువులు, పొలాల కాలువల్లో పూడికతీత, గ్రామీణ రహదారుల నిర్మాణం, అభివృద్ధి, కందకాల తవ్వకం, వివిధ నీటి సంరక్షణ పనులను చేపట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. మ్యాజిక్ సోక్ పిట్లు, వ్యవసాయ కుంటలు, ఇంకుడు చెరువులు, బోరుబావుల రీచార్జ్ నిర్మాణాల ఏర్పాటు వంటి పనులను కూడా ఆమె ప్రస్తావించారు. ఈ పనుల ద్వారా నీటి సంరక్షణకు, భూగర్భ జలాల పునరుద్ధరణకు దోహదపడటంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించవచ్చని తెలిపారు.రాష్ట్ర విద్యుత్ పరిస్థితిపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ కలెక్టర్లకు వివరించారు. జిల్లాల్లో విద్యుత్ సరఫరా, సంబంధిత సమస్యలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు.
వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ రాష్ట్రంలో వర్షపాత పరిస్థితులపై సమగ్ర వివరాలను అందించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ సీజన్‌కు సంబంధించిన వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. తగిన ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమాచార, పౌరసంబంధాలశాఖ స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఐఐటీలు, ఐఐఎంలతో సమానంగా నైపుణ్య శిక్షణ సంస్థలు

**కొత్త సాంకేతికతలకు అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంచుకోవాలి: ప్రధాని మోదీ**
**వరల్డ్‌స్కిల్స్‌లో ఆరు రజతాలు సాధించిన భారత బృందంతో ముఖాముఖి**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (ట్రైనెట్ న్యూస్):**
నైపుణ్య శిక్షణ సంస్థల ప్రాధాన్యం ఐఐటీలు, ఐఐఎంలకు ఏమాత్రం తక్కువ కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. విద్యార్హతలతోపాటు ఆచరణాత్మక నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. షాంఘైలో జరిగిన 48వ వరల్డ్‌స్కిల్స్ పోటీల్లో పాల్గొన్న భారత బృంద ప్రతినిధులతో శుక్రవారం న్యూ ఢిల్లీలోని తన అధికారిక నివాసం 7, లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఆయన సమావేశమయ్యారు.అంతర్జాతీయ వేదికపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన పోటీదారులను ప్రధాని అభినందించారు. నైపుణ్యాభివృద్ధికి రాయబారులుగా వ్యవహరించాలని వారికి పిలుపునిచ్చారు. సాంకేతికత వేగంగా మారుతున్న నేపథ్యంలో యువత నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంతోపాటు ఇప్పటికే ఉన్న సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందాలని, తమ అనుభవాలు, సూచనలతో దేశ నైపుణ్య శిక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తోడ్పడాలని కోరారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు యువత, ప్రభుత్వం, శిక్షణ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాని స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు వెనుక ఉన్న లక్ష్యాన్ని ఈ సందర్భంగా వివరించారు.పోటీదారులు అంతర్జాతీయ పోటీల్లో కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్, సాంకేతిక వ్యవస్థలు, పని విధానాలకు అలవాటుపడిన అనుభవాలను ప్రధానికి వివరించారు. ప్రపంచ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు యువతకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.సెప్టెంబరు 22 నుంచి 27 వరకు షాంఘైలోని నేషనల్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ పోటీల్లో భారత్ ఆరు రజత పతకాలు, 20 ప్రతిభా పతకాలు సాధించి పదో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి ఇప్పటివరకు అతిపెద్ద బృందంగా 70 మంది పోటీదారులు 63 నైపుణ్య విభాగాల్లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి

**దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి సంజయ్**
**భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం**
**ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి



11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు.
మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే పడుతున్నాయి. శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది.
దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్పూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# ఐపీయూ సభలో భారత పార్లమెంటరీ ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యం

**ఐపీయూ అధ్యక్షుడిగా మిల్టన్ డిక్ ఎన్నిక.. అభినందించిన హరివంశ్**



**న్యూ ఢిల్లీ, అక్టోబరు 9 (త్రైనెట్ న్యూస్):**
టాంజానియాలోని అరుషాలో జరుగుతున్న 153వ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) అసెంబ్లీలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నేతృత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం పలు చర్చలు, కమిటీ సమావేశాల్లో పాల్గొంది. అసెంబ్లీ నాలుగో రోజైన అక్టోబరు 8న వాతావరణ విపత్తులు, సుపరిపాలన, మానవ హక్కులు, కృత్రిమ మేధ వంటి అంశాలపై భారత ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

హిమాలయ ప్రాంతంతోపాటు ఇతర దుర్బల ప్రాంతాల్లో వాతావరణ సంబంధిత విపత్తులను ఎదుర్కొనేందుకు అత్యవసర పార్లమెంటరీ చర్యలు, విపత్తులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంపై జరిగిన చర్చలో హరివంశ్‌తోపాటు ప్రతినిధి బృంద సభ్యులు పాల్గొన్నారు. నేపాల్ ప్రతిపాదించిన ఈ అత్యవసర అంశాన్ని అసెంబ్లీ మూడో రోజున ఆమోదించింది. సమ్మిళిత విధానాలు, విశ్వాసం, అందరికీ అవకాశాల ద్వారా సుపరిపాలనను మెరుగుపరచడం, సమాజాలను సాధికారత దిశగా నడిపించడంపై కొనసాగిన సాధారణ చర్చకూ భారత బృందం హాజరైంది.

లోక్‌సభ సభ్యుడు డాక్టర్ అనురాగ్ సింగ్ ఠాకూర్ వాతావరణ విపత్తులపై అత్యవసర అంశానికి మద్దతు తెలుపుతూ భారత దృక్పథాన్ని వివరించారు. అనంతరం ప్రజాస్వామ్యం, మానవ హక్కుల స్థాయీ సంఘం బ్యూరో సమావేశంలో పాల్గొని, భవిష్యత్ అసెంబ్లీలకు తీర్మానాల రూపంలో సమర్పించేందుకు పరిశీలిస్తున్న అంశాలపై భారత పార్లమెంట్ వైఖరిని తెలియజేశారు. సంబంధిత స్థాయీ సంఘం సమావేశంలో తీర్మానం ఆమోదానికి తన వంతు సహకారం అందించారు.

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్ర ఐక్యరాజ్యసమితి వ్యవహారాల స్థాయీ సంఘం సమావేశానికి హాజరై, ఘర్షణల నివారణ, పరిష్కారంలో ఐరాస వ్యవస్థ పనితీరుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఐపీయూ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులతో నిర్వహించిన సమావేశానికీ హాజరయ్యారు. లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ లతా వాంఖెడే సుస్థిర అభివృద్ధి స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొని, కృత్రిమ మేధ--భవిష్యత్ ఉపాధిపై జరిగిన చర్చలో భాగస్వాములయ్యారు.

రాజ్యసభ సెక్రటరీ జనరల్ పార్లమెంట్ల సెక్రటరీ జనరల్స్ సంఘం (ఏఎస్‌జీపీ) సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంటుకు నిధుల సమకూర్పు, బడ్జెట్ కేటాయింపు, ఆమోద ప్రక్రియలపై జరిగిన చర్చలో భారత పార్లమెంట్ బడ్జెట్ విధానాలను వివరించారు.

కాగా, అసెంబ్లీ చివరి రోజైన అక్టోబరు 9న ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ స్పీకర్ మిల్టన్ డిక్ ఐపీయూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఫలితం ప్రకటించిన వెంటనే హరివంశ్, భారత ప్రతినిధి బృంద సభ్యులు ఆయనను వ్యక్తిగతంగా అభినందించి, పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన- సమాచార హక్కు చట్టం.



**సమాచార దర్పణం బ్రోచర్ ఆవిష్కరణ**
**రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా**
**ముందస్తు సమాచార వెల్లడి, సకాలంలో సమాధానాలు, పౌర కేంద్రిత పాలనతో ప్రజల్లో విశ్వాసం మరింత బలోపేతం**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 9:**
సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది మన ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన వంటిదని, పారదర్శకత, జవాబుదారీతనం, పాలనలో ప్రజల భాగస్వామ్యానికి బలమైన పునాది అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

అక్టోబర్ 5 – 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు 2026లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాచార హక్కు చట్టం, 2005 అమలులోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలంటే పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలని గవర్నర్ పేర్కొన్నారు. 2005లో అమలులోకి వచ్చిన చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య పౌరులు పాలనా వ్యవస్థను ప్రశ్నించి, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా కోరే అధికారం పొందారని తెలిపారు. సమాచార హక్కు కింద దాఖలయ్యే ప్రతి దరఖాస్తు కేవలం ఒక కాగితం లేదా దరఖాస్తు మాత్రమే కాదని, దాని వెనుక ఒక సమస్య, హక్కుల కోసం విన్నపం లేదా న్యాయం కోసం చేసే ప్రయత్నం ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు.

అందువల్ల ఈ చట్టం విజయాన్ని కేవలం దరఖాస్తులు, అప్పీళ్ల పరిష్కార సంఖ్యతోనే కాకుండా, పరిపాలనా విధానాల్లో తీసుకువచ్చే శాశ్వతమైన, పారదర్శకమైన మార్పులతో అంచనా వేయాలని సూచించారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) కింద ముందస్తు సమాచార వెల్లడి అత్యంత కీలకమని, అది ఈ చట్టానికి ఆత్మ వంటిదని గవర్నర్ అభివర్ణించారు.ప్రభుత్వ పథకాలు, విధానాలు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, నిరంతరం ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా అవసరమైన సమాచారం కోసం ప్రజలు సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేయాల్సిన అవసరం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.తెలంగాణ వంటి వైవిధ్యభరితమైన రాష్ట్రంలో సమాచారాన్ని తెలుగుతో పాటు ప్రజలకు అర్థమయ్యే ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంచాలని గవర్నర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళలు, దివ్యాంగులు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమాచార హక్కు చేరేలా చూడటం అందరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు.డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డేటా విశ్లేషణ, డిజిటల్ రికార్డుల నిర్వహణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా, సమ్మిళిత పద్ధతిలో వినియోగించడం ద్వారా సమాచార వ్యవస్థలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చని గవర్నర్ పేర్కొన్నారు. ప్రజా సమాచార అధికారులు ప్రథమ అప్పీళ్ల అధికారులు ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిగణించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిర్ణీత గడువులోగా స్పష్టమైన, సముచిత కారణాలతో కూడిన సమాధానాలను నిష్పక్షపాతంగా, సున్నితత్వంతో అందించడం అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో పరిపాలనా పారదర్శకతకు, పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కులకు మధ్య సమతుల్యతను పాటించాలని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సరైన మార్గదర్శకత్వం అందించడం, సుపరిపాలనను బలోపేతం చేయడం కోసం తెలంగాణ సమాచార కమిషన్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. ప్రతి పౌరుడు తన హక్కులను పూర్తి విశ్వాసంతో కోరగలిగేలా, ప్రతి ప్రభుత్వ సంస్థ బాధ్యతాయుతంగా, సున్నితత్వంతో విధులు నిర్వర్తించేలా పారదర్శకమైన, సాధికార తెలంగాణ నిర్మాణానికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సమాచార వెల్లడి, ప్రతి సకాలపు సమాధానం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తెలంగాణ సమాచార కమిషన్ రూపొందించిన 'సమాచార దర్పణం' వార్తాపత్రికను ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ సమాచార హక్కు ప్రతిజ్ఞ చేయించారు. సమాచార హక్కు చట్టం అమలులో విశేష కృషి చేసిన అధికారులు, విభాగాలకు గవర్నర్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు.

సమాచార హక్కు అవార్డుల ప్రదానం

ఉత్తమ స్వచ్ఛంద సమాచార వెల్లడి విభాగంలో నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, టీజీ జెన్‌కో సీఎండీ హరీష్ అవార్డులు అందుకున్నారు.

ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన శాఖాధిపతి విభాగంలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అవార్డు అందుకున్నారు.

ఉత్తమ పనితీరు కనబరిచిన సచివాలయ శాఖ విభాగంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అవార్డు అందుకున్నారు.

ఉత్తమ ప్రజా సమాచార అధికారి విభాగంలో ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారి రామమూర్తి, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ నసీర్, మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అవార్డులు అందుకున్నారు. ప్రత్యేక విభాగంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, రామగుండం తహసీల్దార్ రవీందర్ అవార్డులు అందుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కేవలం 15 నెలల్లో 30 వేల కేసులకు గాను 21 వేల కేసులను కమిషన్ పరిష్కరించిందని తెలిపారు. 24 శాఖల్లో పెండెన్సీని దాదాపు సున్నా స్థాయికి తీసుకువచ్చామని, ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆడిట్ ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నారు.2014 నుంచి 2023 వరకు పదేళ్ల వార్షిక నివేదికలను డిజిటల్ సాఫ్ట్ కాపీల రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నివేదికల సమస్యను పరిష్కరించామని తెలిపారు. 2024, 2025 సంవత్సరాల నివేదికలను తదుపరి ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా కమిషన్ నూతన లోగో ఆవిష్కరణ, 'సమాచార దర్పణం' వార్తాపత్రిక ప్రారంభం, హైబ్రిడ్ విధానంలో వర్చువల్ విచారణల నిర్వహణ వంటి చర్యలతో సంస్థాగత ఆధునికీకరణకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు.తక్షణ సమాచారాన్ని ఆశించే నేటి యువత, ముఖ్యంగా జెన్–జెడ్ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విభాగాలు సమాచారాన్ని ముందుగానే ప్రజలకు అందించాలని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం తప్పనిసరిగా చేపట్టాల్సిన స్వచ్ఛంద సమాచార వెల్లడి, సమర్థవంతంగా పనిచేసే ఆన్‌లైన్ సమాచార హక్కు పోర్టల్ ద్వారా ప్రజలకు సమాచారం సులభంగా అందుబాటులోకి రావాలని సూచించారు.ముఖ్యంగా రెవెన్యూ, మున్సిపల్ పరిపాలన వంటి అధిక భారంతో పనిచేసే శాఖల్లో అనవసర వ్యాజ్యాలను తగ్గించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళల సమాచార హక్కు వినియోగంలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వినయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హర్ మహేశ్ దత్ ఎక్కా, రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, వైష్ణవి మెర్ల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన ప్రజా సమాచార అధికారులు, ప్రథమ అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మంచి చేయాలనే ఆలోచనలు రావాలి





**డాక్టర్ కేవీ రమణాచారి**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబరు 9 :**
నేటి యువతలో మంచి చేయాలనే ఆలోచనలు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణ చారి అన్నారు. బ్రాహ్మణ సేవా వాహిని ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో బ్రాహ్మణులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రఘు కిరణ్ కు పదిమందికి చేయాలని ఆలోచన రావడంతో వందమంది బ్రాహ్మణులకు నిత్యవసర వస్తువులను అందజేయడం అభినందనీయమన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి సందీప్ శర్మ , రాఘవేంద్ర, శర్మ, పవన్ , అభిషేక్ శర్మ , లింగమూర్తి, మహిళా విభాగం నాగేశ్వరి దేవి, సునీత, బాలా త్రిపుర సుందరి , నరసమాంబ , ఉమ, సంతోషి , శైలజ తదితరులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136